

ప్రతీ ఒక్కరు సామాజిక సేవ చేయాలి..



కలెక్టర్ ప్రీతీమీనా
వాటర్ ప్లాంట్ ప్రారంభం
తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల పరిశీలన
హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన కలెక్టర్

హైస్కూల్‌లో హరితహారంపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ ప్రీతీమీనా

2



ముంచుకొస్తున్న గడువు.. ముందుకు సాగని పనులు

నత్తనడకన సాగుతున్న భగీరథ ట్యాంకుల నిర్మాణం
జిల్లాలో 1070కి నాలుగే పూర్తి
కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రారంభం కాని పనులు
ఆగస్టు చివరికి పనులు పూర్తి కష్టమే..
మొదటి విడతకే దిక్కులేదు.. రెండో విడత ఎప్పుడో..

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం పనులు నత్తనడకన సాగుతున్నాయి. గడువు ముంచుకొస్తున్నా పనులు మాత్రం ముందుకు సాగడంలేదు. ఆగస్టు చివరి నాటికి ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యం అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో కష్టంగా మారింది. కీలకమైన గ్రామాలు, శివారు ప్రాంతాల్లో నిర్మించాల్సిన ఓహెచ్ఎస్ఆర్ (ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్) ట్యాంకుల నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదు. పలు ప్రాంతాల్లో ఆర్భాటంగా శంకుస్థాపనలు చేసినప్పటికీ పనులు మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడడం లేదు.

\- ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్

2



అనంతారంలో ఓవర్‌హెడ్‌ట్యాంక్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ (ఫైల్)

కాంపెల్లిలో విషాదం

15

తల్లీకూతుళ్ల ఆత్మహత్య
భర్త మద్యసేవనమే కారణం
మొదట విషం తాగిన బిడ్డ, ఆపై తల్లి
ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి

గిరికోనల్లో కన్నె పిల్లల కలల పండుగ

సమ్మక్క...
రేపటినుంచి తొమ్మిది రోజులు
బతుకమ్మ తరహాలో తీజ్
శ్రావణమాసంలో గిరిజనుల వేడుక

కమ్యూనిస్టుల త్యాగాలు కేసీఆర్‌కు ఏం తెలుసు?

అధికార దర్పంతో సీఎం వ్యాఖ్యలు

8

నిజాం నియంతృత్వాన్ని మైమరిపిస్తున్న సర్కార్
ప్రజలపై రుద్దుతున్న ఫాంహౌజ్ నిర్ణయాలు



సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్

ఆంధ్రజ్యోతి ఎక్స్‌ప్రెస్

రైళ్ల హాల్టింగ్, ఎరువుల గోదాం ఏర్పాటు చేయాలి
రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ సీతారాం నాయక్
ఈ నెల15 తర్వాత రైల్వే జీఎంతో సమావేశం

న్యూఢిల్లీలో నిజామాబాద్ ఎంపీ కవితతో కలసి ఎంపీ సీతారాంనాయక్ రైల్వేమంత్రి సురేష్ ప్రభును గురువారం కలిశారు. మహబూబాబాద్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగులతోపాటు ఎరువులను దిగుమతి చేసేందుకు గోదాంను ఏర్పాటు చేయాలని కోరినట్లు సమాచారం. ఈ మేరకు స్పందించిన మంత్రి వెంటనే రైల్వే జీఎంకు ఫొన్ చేసి ఈనెల 15 తర్వాత సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.

\- మహబూబాబాద్ క్రైం

2

రైళ్ల హాల్టింగ్, ఎరువుల గోదాం ఏర్పాటు చేయాలి..



ఢిల్లీలో రైల్వేమంత్రి సురేష్ ప్రభును కలిసిన ఎంపీ సీతారాం నాయక్

ముంచుకొస్తున్న.. గడువు



జమాండ్లపల్లిలో పనులు ప్రారంభించకపోవడంతో పిచ్చి మొక్కల మధ్య ఉన్న శిలాఫలకం

ఆంధ్రజ్యోతి,మహబూబాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం పనులు నత్తనడకన సాగుతున్నాయి. గడువు ముంచుకొస్తున్నా పనులు మాత్రం ముందుకు సాగడంలేదు. ఆగస్టు చివరి నాటికి ప్రతీ ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యం అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో కష్టంగా మారింది. కీలకమైన గ్రామాలు, శివారు ప్రాంతాల్లో నిర్మించాల్సిన ఓహెచ్ఎస్ఆర్ (ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్) ట్యాంకుల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. పలుచోట్ల ఆర్భాటంగా శంకుస్థాపనలు చేసినప్పటికీ పనులు మంత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడడంలేదు.

జిల్లాలో మొదటి విడత మిషన్ భగీరథలో కొన్ని గ్రామాలకు నీరు ఇవ్వాల్సి ఉండగా ఆపనులు సైతం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందాన మారాయి. మిషన్ భగీరథ పూర్తికి ప్రభుత్వం జూన్ వరకు గడువు విధించినప్పటికీ గ్రామాల్లో నీరందించాల్సిన ట్యాంకుల పనులు మొదలే కాలేదు. దీంతో ఆగస్టు చివరి నాటికి పనులు పూర్తి చేయాలంటూ రెండోసారి గడవు పొడగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గడువుకు మరో 25 రోజులే సమయమున్నప్పటికీ జిల్లాలో 1398 గ్రామాలు, శివారు ప్రాంతాల్లో 1070 ట్యాంకులు నిర్మించాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం నాలుగంటే.. నాలుగే పూర్తయ్యాయి. ఇక జిల్లాలో ప్రప్రథమంగా భగీరథకు అనుబంధంగా కంబాలపల్లి, ముత్యాలమ్మగూడెం, అనంతారం రాంసింగ్‌తండాలో ఓవర్‌హెడ్ ట్యాంకులకు మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆర్భాటంగా శంకుస్థాపనలు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికి సుమారు 5 నెలలు కావోస్తున్న ఆ పనులు నేటికీ ప్రారంభానికే నోచుకోలేదు.

1070 ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి ప్రతిపాదనలు..

మిషన్ భగీరథ పథకంలో భాగంగా జిల్లాలోని 16 మండలాల్లో 1398 హబిటేషన్‌లుగా జిల్లా యంత్రాంగం గుర్తించింది. 1070 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి ప్రతిపాదించగా ఆర్‌డబ్ల్యూఎస్(రూరల్ వాటర్ సప్లై) అధికారులు ముందుగా 130 ఓవర్‌హెడ్ ట్యాంకులు మాత్రం గ్రౌండ్ చేశారు. జిల్లాలో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి, గ్రామాల్లో పైపులైన్‌ల నిర్మాణ బాధ్యత అర్‌డబ్ల్యూఎస్ అధికారులకు అప్పగించారు. జిల్లాలో 10 వేల లీటర్ల నీటి నిల్వఉండే కెపాసిటీ కలిగిన ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి 150 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసే ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నీటి నిల్వ ఉండే ట్యాంకులను బట్టీ వాటి నిర్మాణ వ్యయం మారుతోంది. రూ.8.09 లక్షల నుంచి రూ.32 లక్షల వరకు ఖర్చుయ్యే ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణాలు చేపడుతున్నారు.

ట్యాంకులతో పాటు నల్లాలు కూడ..

జిల్లాలో వివిధ గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి ఇంటి వరకు 930 కి.మీటర్ల పైపులైన్ నిర్మాణాలు చేపట్టి 1,73,233 నల్లాల ద్వారా ఇంటింటికి నీరందించాల్సి ఉంది. జిల్లాలో మట్టిపనుల నిర్మాణాల్లో 251 ఓవర్‌హెడ్ ట్యాంకులు, ప్లేన్ కాంక్రీట్ స్థాయిలో 14 ఓవర్ హెడ్ ట్యాంకులు, పునాది స్థాయిలో 34, శ్లాబ్ పిల్లర్‌ల స్థాయి వరకు 7 ట్యాంకులు ఉండగా నాలుగు మాత్రమే ఇప్పటి వరకు పూర్తయ్యాయి. కాగా సీతారాంపురం గ్రామంలో 1.50 లక్షల నీటి నిల్వ సామార్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకు, అదే గ్రామంలో మరో 40 వేల లీటర్ల ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం పూర్తయింది. మరిపెడలో 1.50 లక్షల నీటి నిల్వ సామార్థ్యం కలిగిన ఓవర్‌హెడ్ ట్యాంకు, ఎకాలుతండాలో 30 వేల లీటర్లసామార్థ్యం కలిగిన ఓవర్‌హెడ్ ట్యాంకులు పూర్తయ్యాయి.

మొదటిదశలో మండలాలు ఇవే..

మిషన్ భగీరథ పథకంలో మొదటి దశలో నీరందించే గ్రామాలను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ముందే ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం మరిపెడ, చిన్నగూడూరు, నర్సింహులపేట, దంతాలపల్లి, నెల్లికుదురు, పెద్దవంగర, తొర్రూరు మండలాలకు గాను మొత్తం 513హబిటేషన్‌లు ఉండగా 449 ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అందులో 61 ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణాలకు అర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రౌండ్ కూడ చేశారు.

రెండో దశలో ఈ మండలాలకు..

మిషన్ భగీరథ పథకంలో రెండో దశలో బయ్యారం, డోర్నకల్, గంగారం, గార్ల, గూడూరు, కేసముద్రం, కురవి, కొత్తగూడ, మహబూబాబాద్ మండలాలకు నీరందించాల్సి ఉంది. ఇందులో 885 హబిటేషన్‌లుగా గుర్తించారు. 557 ఓవర్‌హెడ్ ట్యాంకులను నిర్మించాలని ప్రతిపాదించగా 69 ట్యాంకుల నిర్మాణాలకు గ్రౌండ్ చేశారు. ఏది ఏమైన జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులను స్వయంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ వాటి నిర్మాణాల్లో తీవ్ర జాప్యం చేస్తూ సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులు అశ్రద్ద వహిస్తున్నారు. ఈ పనులు చురుకుగా చేసి ఉన్నట్లయితే జూన్ నాటికే మొదటి విడతలో కేటాయించిన గ్రామాలకు నీరు అంది ఉండేది. ఆ నిర్మాణాలు పూర్తికాకపోవడంతో గడవు తేదీ ఆగస్టు వరకు పొడిగించారు. ఆ సమయానికి కూడ పూర్తయ్యే పరిస్థితి కానరావడం లేదు.



జమాండ్లపల్లిలో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ (ఫైల్)

గ్రామం పేరు	హబిటేషన్‌లు	ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల ప్రతిపాదనలు	గ్రౌండ్ అయినవి
చిన్నగూడూరు	22	16	02
దంతాలపల్లి	33	28	04
డోర్నకల్	96	61	05
కురవి	120	98	05
మరిపెడ	149	132	06
నర్సింహులపేట	81	65	02
గూడూరు	139	116	02
కేసముద్రం	136	101	07
మహబూబాబాద్	139	107	14
నెల్లికుదురు	133	116	05
గంగారం	30	18	0
కొత్తగూడ	52	35	01
పెద్దవంగర	15	12	02
తొర్రూరు	80	80	13
బయ్యారం	85	55	06
గార్ల	88	30	03
మొత్తం	1398	1070	130

రైళ్ల హాల్టింగ్, ఎరువుల గోడౌన్ ఏర్పాటు చేయాలి

రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ సీతారాంనాయక్

ఈ నెల15తర్వాత రైల్వే జీఎంతో మీటింగ్‌కు అవకాశం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మహబూబాబాద్ క్రైం : న్యూఢిల్లీలో నిజామాబాద్ ఎంపీ కవితతో కలసి మహబూబాబాద్ ఎంపీ సీతారాంనాయక్ రైల్వే మంత్రి సురేష్‌ప్రభును గురువారం కలిశారు. మహబూబాబాద్‌లో పలురైళ్ల హాల్టింగులతో పాటు ఎరువులను దిగుమతి చేసేందుకు గోడౌన్ ఏర్పాటు చేయాలని కోరినట్లు సమాచారం. గత నెల 19న ఆంధ్రజ్యోతి జిల్లా టాబ్లాయిడ్‌లో 'ఆర్జన ఘనం.. మరి హాల్టింగ్ లేవీ' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎంపీ సీతారాంనాయక్ ఆంధ్రజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ కవితతో కలిసి జిల్లాలోని పలు రైల్వే సమస్యలపై రైల్వేమంత్రి సురేష్‌ప్రభును కలిసి వినతి పత్రం అందజేశామని తెలిపారు. దీంతో స్పందించిన రైల్వే మంత్రి వెంటనే సౌత్‌సెంట్రల్ రైల్వే జీఎంతో ఫోన్‌లో మాట్లాడి, తమతో మాట్లాడించారని వెల్లడించారు. ఈ నెల 15 తర్వాత జీఎంతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించాలని సూచించారన్నారు. ఈ సమావేశంలో పలు రైళ్ల హాల్టింగ్‌లతోపాటు రైతులకు అవసమైన ఎరువులను దిగుమతి చేసుకునేందుకు గోడౌన్‌ను ఏర్పాటు చేయాలని కోరనున్నట్లు ఎంపీ తెలిపారు.



ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం

ప్రతీ ఒక్కరు సామాజిక సేవ చేయాలి

కలెక్టర్ ప్రీతిమీనా

కేసముద్రం : సమాజంలో జీవించే ప్రతీ ఒక్కరు తాము సంపాదించే దాంట్లో కొంత సామాజిక సేవ కోసం కేటాయించాలని కలెక్టర్ ప్రీతిమీనా సూచించారు. స్టేషన్ కేసముద్రం హైస్కూల్ ఆవరణలో మన్నె శ్రీహరి, నాగరాజు తమ సోదరుడు సుధీర్ జ్ఞాపకార్థం రూ.1.75లక్షల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంటును కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీహరి, నాగరాజులను సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ యోగీశ్వర్‌రావు, ఎంపీడీవో అరుణాదేవి, డీటీ భాస్కరమూర్తి, సర్పంచ్ డాక్టర్ అల్లం రమ, నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ గుగులోత్ సునీత, వీరునాయక్, హెచ్ఎం శాంతకుమారి పాల్గొన్నారు. అనంతరం హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

రికార్డుల పరిశీలన...

తహసీల్ కార్యాలయంలో పహాణీల సవరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ యోగీశ్వర్‌రావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. పహాణీల సవరణ కార్యక్రమం సజావుగా జరగుతున్నట్లు గుర్తించారు. హరితహారంలో భాగంగా అక్కడ మొక్కలు నాటారు. అనంతరం కేసముద్రంలో ఆర్యూబీని పరిశీలించారు. ఫారెస్ట్ రిసెర్చ్ సెంటర్‌ను సందర్శించి మొక్కలు నాటారు.

కాగా ఎమ్మార్సీల్లో పనిచేస్తున్న మెసెంజర్లకు థర్డ్‌పార్టీ ద్వారా కాకుండా నేరుగా వేతనాలు చెల్లించాలని ఎమ్మార్సీ మెసెంజర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ భిక్షపతి జిల్లా కలెక్టర్‌ను కోరారు.



కేసముద్రంలో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రీతిమీనా

ప్రభుత్వ బడుల్లో 3 ఆర్స్

- అభ్యసనాభివృద్ధే లక్ష్యంగా తరగతుల నిర్వహణ
- 45 నుంచి 60 రోజుల కార్యక్రమంగా ఎల్‌ఈపీ అమలు
- వెనుకబడిన విద్యార్థులకు తెలుగు,ఆంగ్లం, గణితం సామర్థ్యాల పెంపుపై దృష్టి



కురవి మండలం చింతపల్లి హైస్కూల్‌లో బేస్ లెవల్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు(ఫైల్)

మహబూబాబాద్‌ఎడ్యుకేషన్ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం దిద్దుబాటు చర్యల్లో భాగంగా 3 ఆర్స్ పేరుతో అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కార్యాచరణ ప్రకారం మూడో తరగతి నుంచి తొమ్మిదో తరగతి చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చదవటం, రాయటం, గణితంలో చతుర్విధ ప్రక్రియల్లో (కూడికలు, తీసివేతలు, గుణకారం, భాగహారం)సామర్థ్యాలు పెంపొందించే విధంగా అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలు (లెర్నింగ్ ఎన్‌హాన్స్‌మెంట్ ప్రోగ్రామ్)అమలు చేస్తుంది. మహబూబాబాద్ జిల్లాలో అన్ని ప్రభుత్వ, కస్తూర్బాగాంధీ, ఆశ్రమ, మోడల్, ఎయిడెడ్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న 3477 మంది ఉపాధ్యాయులకు ఆయా మండలాల్లోని కాంప్లెక్స్‌లలో జూలై 24 నుంచి 29 వరకు ఎల్‌ఈపీపై శిక్షణ పూర్తిచేశారు.

వెనుకబడిన విద్యార్థుల గుర్తింపు ఇలా..

సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించేందుకు జూలై 31న అన్ని పాఠశాలల్లో 3వ తరగతి నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, గణితం సబ్జెక్టులపై బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో విద్యార్థులు సాధించిన మార్కులను బట్టి సామార్థ్యాలు సాధించిన వారు, సామార్థ్యాలు సాధించని వారు అనే రెండు గ్రూపులుగా విభజించారు. వీరికి సంబంధిత సబ్జెక్టుల్లో కనీస సామర్థ్యాలు రాని విద్యార్థులను తరగతిలో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి మూడు నుంచి ఐదుగురి చొప్పున గ్రూపులుగా ఏర్పాటు చేసి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

పాఠశాల పని రోజుల్లోనే..

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 3 నుంచి 9వ తరగతి చదువుతూ సామార్థ్యాల్లో వెనకబడిన విద్యార్థులకు పాఠశాల పనిదినాల్లోనే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 6,7,8 పీరియడ్‌లను ఎల్‌ఈపీ కింద నిర్వహిస్తున్నారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో చదవడం, రాయడంతో పాటు గణితంలో చతుర్విధ ప్రక్రియలు(కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాల) వచ్చే విధంగా ప్రత్యేక విద్యాబోధన చేస్తున్నారు. కనీస సామార్థ్యాల్లో వెనుకబడిన విద్యార్థుల్లో ఏ ఒక్క విద్యార్థి లేదా ఉపాధ్యాయుడు కూడ తరగతికి హాజరు కాకపోయినా ఆ విద్యార్థికి మరుసటి రోజు తరగతులు నిర్వహించాల్సి ఉంటుంది.

విద్యార్థుల సంఖ్యను బట్టి గ్రూపులు...

ఆయా పాఠశాలల్లో తరగతిలో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి మూడు నుంచి ఐదు గురిచొప్పున గ్రూపులుగా చేసి విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెంపొందించేలా ఒక్కో గ్రూపును ఒక్కో ఉపాధ్యాయుడు దత్తత తీసుకుంటారు. ఆయా గ్రూపులను దత్తత తీసుకున్న ఉపాధ్యాయుడు విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించే విధంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించాలి. అలాగే ప్రతి పది రోజులకోమారు సామార్థ్యాలపై పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్ష ఫలితాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందజేస్తారు. ఈ శిక్షణ కార్యక్రమాలు 45 నుంచి 60 రోజుల పాటు నిర్వహించనున్నారు. దీనివల్ల వెనుకబడిన విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరగడంతో పాటు వివిధ సబ్జెక్టుల్లో ప్రావీణ్యం పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

విద్యార్థులపై దృష్టిసారించాం

నాగేశ్వర్‌రావు డీఈవో, మహబూబాబాద్

వెనుకబడిన విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకే పాఠశాల సమయంలోనే ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం. తెలుగు, ఇంగ్లీష్, గణితంలో చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు పెంపొందించేందుకు 3 ఆర్స్ కార్యక్రమం అమలు చేస్తున్నాం. పది రోజులకోసారి పరీక్షలు నిర్వహించి, వారికి సంబంధిత సబ్జెక్టుల్లో సామర్థ్యాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఎంపీడీవో అక్రమాలపై కొనసాగుతున్న విచారణ



ఎంపీడీవో కార్యాలయంలో బాధితుల నుంచి వివరాలను సేకరిస్తున్న ఏసీబీ అధికారులు

నర్సింహులపేట: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జూలై25న ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఎంపీడీవో తాళ్ళ ఉపేందర్‌పై గురువారం మండల కేంద్రంలో ఏసీబీ డీఎస్పీ సాయిబాబా ఆధ్వర్యంలో మరోసారి విచారణ జరిపారు. మండలంలోని జయపురం గ్రామానికి చెందిన గుగులోతు బాలకిషన్ రూ.35 వేలు, గుగులోతు అనిల్ రూ.35 వేలు, కిషన్ రూ.35 వేలు, మల్సూర్ రూ.35 వేలు, జాటోతు బాలు రూ.35 వేలు, వీరూ రూ.20 వేలు, భద్రూ రూ.15 వేలు, పాప, సిరు రూ.30 వేలు, పడమటిగూడెంనకు చెందిన జాటోతు నీల, జక్కి యాకసాయిలు రూ.50 వేల చొప్పున లక్ష, పెద్దనాగారం గ్రామానికి చెందిన ఎనిమిది మంది రూ.20 వేల చొప్పున రూ.1.60 లక్షలు, వేములపల్లి, పెద్దనాగారం, నర్సింహులపేట, కౌసల్యదేవిపల్లి, యజపురం, వంతడుపల గ్రామాల నుంచి మరికొందరు బాధితులు ఎంపీడీవో తాళ్ళ ఉపేందర్‌కు డబ్బులు ఇచ్చినట్లు ఏసీబీ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ సాయిబాబా మాట్లాడుతూ ఎంపీడీవో అవినీతిపై విచారణ ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు వందకు పైచిలుకు మంది బాధితులు ఫిర్యాదు చేశారని, వారిలో 21 మంది లిఖిత పూర్వక ఫిర్యాదు, వాగ్మూలం ఇచ్చినట్లు తెలిపారు. లంచం తీసుకోవడం ఎంత నేరమో.. ఇవ్వడం అంతే నేరమని చట్ట ప్రకారం ఇచ్చిన వారిపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో సీఐలు ఎస్‌వి రాఘవేందర్‌రావు, జి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులో పడి బాలుడి మృతి



మృతి చెందిన సతీష్

తొర్రూరు: మండలంలోని వెలికట్ట గ్రామంలో గురువారం చెరువులో పడి ఏడో తరగతి విద్యార్థి కేశబోయిన సతీష్(14) మృతి చెందినట్లు ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 7వతరగతి చదువుతున్న బాలుడు మధ్యాహ్నం సమయంలో స్నేహితులతో కలిసి గ్రామం సమీపంలోని చెరువు వద్దకు ఈతకు వెళ్లారు. సతీష్‌కు ఈత రాకపోవడంతో గోతిలోపడి మృతిచెందడంతో పక్కనే ఉన్న విద్యార్థులు కేకలు వేయడంతో గమనించిన స్థానికులు అతడిని బయటికి తీసుకవచ్చే వరకు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. బాలుడు అమ్మమ్మ, తాత మచ్చే చంద్రయ్య, వెంకయ్య వద్ద ఉంటూ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. అతడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత..

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామ శివారు సికింద్రాబాద్ తండా వద్ద 30 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకుని డీసీఎం వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై జితేందర్ గురువారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం..రెడ్యాల గ్రామ శివారు సికింద్రాబాద్ తండా నుంచి రేషన్ బియ్యాన్ని డీసీఎం వ్యాన్‌లో తరలించేందుకు సిద్ధంగా ఉందనే పక్కా సమచారంతో బుధవారం రాత్రి దాడులు చేసి పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.

డోర్నకల్‌లో ఐదు క్వింటాళ్ల నల్లబెలం..

డోర్నకల్ : మండలంలోని అందనాల పాడు శివారులో అక్రమంగా రవాణా చేస్తున్న ఐదు క్వింటాళ్ల నల్లబెల్లం, 5 కేజీల పటిక, 5లీటర్ల గుడుంబాను పోలీసులు పట్టుకుని నిందితులు ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ రాజయ్య తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ముల్కల పల్లికి చెందిన భూక్య రాధకృష్ణ, ఎస్కే. సైదులు, మరిపెడకు చెందిన ఉపేందర్‌తో కలిసి ఐదు క్వింటాళ్ల నల్లబెల్లం, 5కేజీల పటిక ఆటోలో వేసుకుని మరిపెడ నుంచి ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం ఆకేరు మీదుగా ముల్కలపల్లి గ్రామానికి వస్తోంది. ఈక్రమంలో అందనాలపాడు శివారులో టాస్క్‌ఫోర్స్ ఎస్సై మురళీధర్‌రాజు, డోర్నకల్ ఎస్సై నాగభూషణం, కానిస్టేబుల్ రుద్రయ్య ఆటోను ఆపి పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అందులోని బెల్లం, పటికను స్వాధీనం చేసుకుని ఆటోను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. ఆటో డ్రైవర్ ఉపేందర్ పరారీలో ఉన్నారని సీఐ తెలిపారు.



డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో నల్లబెల్లం వ్యాపారులను అరెస్టు చూపుతున్న సీఐ రాజయ్య

సీరోలులో 3క్వింటాళ్లు ..

కురవి : మండలంలోని సీరోలు శివారు కొర్లకుంటతండాలో టాస్క్‌ఫోర్స్ ఎస్సై మురళీధర్, సీరోలు ఎస్సై రమేష్ సంయుక్తంగా దాడిచేసి తండాలో నిల్వచేసిన మూడు క్వింటాళ్ల నల్లబెల్లాన్ని స్వాదీనం చేసుకున్నారు. బెల్లాన్ని నిల్వచేసిన బానోత్ వెంకన్నపై కేసు నమోదు చేశారు.

గుడంబా కేసులో ఒకరి అరెస్ట్

గుడంబా తయారీ కేసులో పరారీలో ఉన్న కురవి మండలం రాజోలు శివారు బాలుతండాకు చెందిన గుగులోత్ బాలకృష్ణను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ రమేష్ చందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

'పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి'



సమావేశంలో మాట్లాడుతున్న యాకయ్య

తొర్రూరు: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు నకిరెకంటి యాకయ్య కోరారు. గురువారం పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత వంద రోజుల్లో ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెడతామని ప్రకటించి నేటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణం ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో ఎస్సీవర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు.

ఈ సమావేశంలో నాయకులు వెల్పుల రమేష్, బచ్చలి వెంకన్న, సంకినేని శ్రీను, జగన్, యాకయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తికి గాయాలు

మరిపెడ: మండల కేంద్రంలోని శ్రీరా మా విలాస్ బజార్‌లో గురువారం రాత్రి ప్ర మాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఓవ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీరామ విలాస్ బజార్‌లో ఉంటున్న వీరన్న ఇంటిలో భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలిపోవడంతో మంటలు లేచాయి. దీంతో సమీప గృహాలకు చెందిన వారు వచ్చి నీళ్లు పోయడంతో మంటలు చల్లారాయి. చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

'ఆదివాసీలను విస్మరిస్తున్న పాలకులు'

గూడూరు : అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపిస్తున్నాయని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పడిగె నాగేశ్వర్‌రావు విమర్శించారు. గూడూరులో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసా, వన్ ఆఫ్ సెవెంటీ యాక్టు వంటి చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని, ఆదివాసీలు పోడు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కుంటున్నారన్నారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన వేడుకలను ఘనంగా జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో తుడుం దెబ్బ జెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల సోమయ్య, తాటి సునీల్, పూనెం సూరన్న, వీరస్వామి పాల్గొన్నారు.

కంకర..బురద..దుమ్ము

- నరకం చూపుతున్న భవానిగడ్డ తండా రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న 1200 మంది గిరిజనులు
- హామీలకే పరిమితమైన పాలకులు

● కేసముద్రం

గిరిజనుల కోసం ఉపప్రణాళిక నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పాలకులు చెబుతున్నవి కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. దశాబ్దాల తరబడి 1200 మంది గిరిజనులు బురద, కంకర, దుమ్ముతో ఉన్న రోడ్డుతో నరకం అనుభవిస్తోంటే పట్టించుకోకపోవడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. మండలంలోని కాట్రపల్లి శివారు భవానిగడ్డ తండా రోడ్డుపై ఎండాకా లం కంకర తేలి దుమ్ముతో ఇక్కట్లు పడుతుండగా వర్షాకాలం బురదమయంగా మారి నడిచేందుకు సైతం వీలులేకుండా పోతోంది. కేవలం భవానిగడ్డ తండాకే కాదు ఆ తండా వెంట ఒక కిలోమీటరు పరిధిలో ఉన్న శివశంకర్ నగర్, జిల్లెల్లతండా వాసులు సైతం ఇదే రోడ్డు మార్గం నుంచి వెళ్లాల్సి ఉంటుంది. వీరంతా నిత్యం కాట్రపల్లికి అక్కడి నుంచి కేసముద్రం మండల కేంద్రంతోపాటు వివిధ ప్రాంతాలకు పనులపై వెళ్తుంటారు. కేసముద్రం నుంచి కాట్రపల్లి వరకు బీటీ రోడ్డు ఉండగా కాట్రపల్లి నుంచి మూడు కిలోమీటర్ల


కంకర తేలి బురదమయంగా మారిన భవానిగడ్డతండా రోడ్డు

దూరంలోని భవానిగడ్డ తండాకు మాత్రం కంకర తేలిన రోడ్డు ఉంది. దశాబ్దాల క్రితం డొంకదారిపై కంకర రోడ్డును వేశారు. ఆ తర్వాత ఈ రోడ్డును పట్టించుకున్న నాథుడే లేడు. దీంతో వేసవికాలంలో దుమ్ము, వర్షాకాలంలో బురదతో నానా అగచాట్లు పడుతున్నారు. ఇక మండల కేంద్రం నుంచి ఎవరైనా అధికారి, ఉద్యోగి తండాకు వెళ్లాలంటేనే రోడ్డును చూసి వెనుకంజ వేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చిన ప్రజాప్రతినిధులు రోడ్డు వేయిస్తామని హామీలిస్తున్నప్పటికీ ఆచరణలోకి రావడం లేదు. సరియైన రోడ్డు లేక వందలాది మంది గిరిజనులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తండాల వాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భవనిగడ్డ తండాతోపాటు శివశంకర్‌నగర్, జిల్లెల్ల తండాలకు బీటీ రోడ్డు నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలి

జల్లె సుమలత, సర్పంచ్, కాట్రపల్లి



కాట్రపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని భవానిగడ్డ, శివశంకర్‌నగర్, జిల్లెల్ల తండాలకు బీటీ రోడ్డు వేయాలి. గతంలో ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చినప్పటికీ రోడ్డు మంజూరు కాలేదు. గిరిజనుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే బీటీ రోడ్డును మంజూరు చేసి పనులు ప్రారంభించాలి.

తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం

మానుకోట ఆర్డీవో భాస్కర్‌రావు

మహబూబాబాద్ టౌన్ : తల్లి పాలే బిడ్డకు ఎంతో శ్రేష్ఠకరమని మానుకోట ఆర్డీవో భాస్కర్‌రావు అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం తల్లులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్డీవో భాస్కర్‌రావు మాట్లాడుతూ తల్లి పాల సంస్కృతి రక్షణ, ప్రోత్సాహం, సహకారం అనే మూడు అంశాలు ముఖ్యమైనవని చెప్పారు. తల్లి పాలతో బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

అనంతరం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రామారావు, డాక్టర్ రాజేష్, సీడీపీవో నిర్మల, జడ్పీటీసీ మూల గుండ్ల వెంకన్న, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఆగస్టు 10 నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి'


మరుగుదొడ్ల నిర్మాణాలను ఓడీఎఫ్ ఇన్‌చార్జి సమ్మయ్యకు వివరిస్తున్న ఇన్‌చార్జి కమిషనర్ భాస్కర్‌రావు

మహబూబాబాద్ టౌన్ : ఆగస్టు 10 నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసి బహిరంగ మలవిసర్జన రహిత మునిసిపాలిటీగా మహబూబాబాద్‌ను ప్రకటించాలని హుజూరాబాద్ మునిసిపల్ కమిషనర్ ఓడీఎఫ్ మానుకోట ఇన్‌చార్జి సమ్మయ్య అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో గురువారం మరుగుదొడ్ల నిర్మాణాల పురోగతిపై మునిసిపల్, మెప్మా సిబ్బందితో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. శుక్రవారం నుంచి పట్టణంలో భవన నిర్మాణ కార్మికులు మరుగుదొడ్ల నిర్మాణాలు మాత్రమే చేపట్టే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మునిసిపాలిటీలు, గ్రామాలను బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, అందుకు అనుగుణంగా అధికారులు పని చేయాలన్నారు. ఈవిషయంలో అలసత్యం ప్రదర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసన్నకుమార్, మునిసిపల్ ఇన్‌చార్జి కమిషనర్ భాస్కర్‌రావు, మోప్మా అధికారిణి విజయ పాల్గొన్నారు.

తీజ్ పండుగను ఘనంగా నిర్వహించాలి

ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య నెహ్రూనాయక్

నెల్లికుదురు : బంజారాలు ఈనెల 4 నుంచి 13 వరకు తీజ్ పండుగను తండాలలో ఘనంగా నిర్వహించుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య నెహ్రూనాయక్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఐక్యతకు ప్రతీకగా జరుపుకునే తీజ్ పండుగకు ప్రభుత్వం అధిక నిధులు విడుదల చేయాలన్నారు. రోజురోజుకు తండాలలో తీజ్ పండుగకు ఆదరణ తగ్గుతోందని, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ఆగస్టు నెలలో ప్రారంభమయ్యే తీజ్ పండుగ తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలనాని పిలుపునిచ్చారు. తండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించాలన్నారు. జిల్లాలో అధిక శాతం గిరిజనులు ఉన్నారని, తండాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు శంకర్‌నాయక్, గుగులోతు వెంకన్న, అశోక్, మంగ్యానాయక్, ప్రకాష్‌నాయక్, హనుమనాయక్ తదితరులు పాల్గొన్నారు.


నెల్లికుదురు సమావేశంలో మాట్లాడుతున్న నెహ్రూనాయక్

ప్రభుత్వ పండుగగా గుర్తించాలి...

కేసముద్రం : గిరిజనుల సంప్రదాయ పండుగైన తీజ్‌ను ప్రభుత్వ పండుగగా గుర్తించి నిధులు, సెలవులు మంజూరు చేయాలని సేవాలాల్ యువసేన జిల్లా కన్వీనర్ గుగులోత్ సుభాష్ డిమాండ్ చేశారు. పెనుగొండ శివారు మర్రితండాలో గురువారం జరిగిన సమావేశంలో సేవాలాల్‌కు అనుబంధంగా యువసేన కమిటీని నియమించారు. ఈ కమిటీ జిల్లా కోకన్వీనర్లుగా వాంకుడోత్ సమ్ము, లక్ష్మణ్, గుగులోత్ రాజశేఖర్, మహేందర్‌లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ కళాశాలకు కుర్చీల బహూకరణ

కేసముద్రం : కేసముద్రం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.5వేల విలువైన కుర్చీలను గురువారం క్లబ్ బాధ్యులు బహూకరించారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ చిర్రయాకాంతంగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలకు తన సొంత ఖర్చులతో క్లబ్ అధ్యక్షుడు ప్రభుకిరణ్ కుర్చీలను అందించడం అభినందనీయమన్నారు. ప్రతీ ఒక్కరు తమ సంపాదనలో కొంత సామాజిక సేవ కోసం వినియోగించాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వోలం ప్రభుకిరణ్, పూర్వ అధ్యక్షులు యర్నం శ్రీరాములు, చీదరి ఆనంద్, గంజి వీరేందర్‌రెడ్డి, మంచెన సతీష్, చిన్నాల కట్టయ్య, ప్రిన్సిపాల్ సునీత, లెక్చరర్లు పాల్గొన్నారు.



కుర్చీలను బహూకరిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలిగా సాగరిక



కేసముద్రం : వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలిగా విలేజి కేసముద్రానికి చెందిన మట్టె సాగరికను నియమిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు గందాడి అచ్చిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడితోపాటు మండల అధ్యక్షుడు బషీర్‌ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ కల్వాల అధ్యక్షుడిగా శ్రీనివాస్


గండి శ్రీనివాస్, శ్రీను

కేసముద్రం : మండలంలోని కాంగ్రెస్ పార్టీ కల్వాల గ్రామ అధ్యక్షుడిగా గండి శ్రీనివాస్‌ను నియమిస్తున్నట్లు గూడూరు బ్లాక్ కోఆర్డినేటర్ గుగులోత్ దస్రూనాయక్ గురువారం ప్రకటించా రు. ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి శ్రీను, ఉపాధ్యక్షుడిగా బేతు అశోక్, సహాయ కార్యదర్శులుగా ఉపేంద్రాచారి, జల్లె సమ్మయ్య, డొనికెని వీరస్వామి, కోశాధికారిగా వేముల మల్లేషం, గంట సుధాకర్‌రెడ్డి, అరిపల్లి గుట్ట య్య, గౌరవ సలహాదారులుగా పెరటి వెంకట్రాంనర్స య్య, చింతనూరి రాజయ్య, గంట శ్రీనివాస్‌రెడ్డి, మూరగుండ్ల గాలయ్యలను నియమించినట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన డీసీసీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రావుల రవిచందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

వృథాగా వంటగది షెడ్డు

గూడూరు : గూడూరులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని వంటగది రేకుల షెడ్డు కొన్నేళ్లుగా వినియోగంలో లేక శిథిలావస్థకు చేరుకుంటోంది. రేకుల షెడ్డు అపరిశుభ్రంగా ఉండి వర్షానికి ఉరుస్తుండడంతో మధ్యాహ్న భోజనాన్ని మరో భవనంలోని ఆవరణలో మహిళలు వండుతున్నారు. వర్షాకాలంలో వంటలు బయట వండడం ఇబ్బందిగా ఉన్నదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వంటగది రేకుల షెడ్డుకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.


గూడూరు ప్రాథమిక పాఠశాలలో వృథాగా ఉంటున్న వంటగది షెడ్డు

'ఆదివాసీలను విస్మరిస్తున్న పాలకులు'

గూడూరు : అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపిస్తున్నాయని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పడిగె నాగేశ్వర్‌రావు విమర్శించారు. గూడూరులో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసా, వన్ ఆఫ్ సెవెంటీ యాక్టు వంటి చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని, ఆదివాసీలు పోడు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కుంటున్నారన్నారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన వేడుకలను ఘనంగా జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో తుడుం దెబ్బ జెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల సోమయ్య, తాటి సునీల్, పూనెం సూరన్న, వీరస్వామి పాల్గొన్నారు.

కంకర..బురద..దుమ్ము

- నరకం చూపుతున్న భవానిగడ్డ తండా రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న 1200 మంది గిరిజనులు
- హామీలకే పరిమితమైన పాలకులు

● కేసముద్రం

గిరిజనుల కోసం ఉపప్రణాళిక నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పాలకులు చెబుతున్నవి కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. దశాబ్దాల తరబడి 1200 మంది గిరిజనులు బురద, కంకర, దుమ్ముతో ఉన్న రోడ్డుతో నరకం అనుభవిస్తోంటే పట్టించుకోకపోవడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. మండలంలోని కాట్రపల్లి శివారు భవానిగడ్డ తండా రోడ్డుపై ఎండాకా లం కంకర తేలి దుమ్ముతో ఇక్కట్లు పడుతుండగా వర్షాకాలం బురదమయంగా మారి నడిచేందుకు సైతం వీలులేకుండా పోతోంది. కేవలం భవానిగడ్డ తండాకే కాదు ఆ తండా వెంట ఒక కిలోమీటరు పరిధిలో ఉన్న శివశంకర్ నగర్, జిల్లెల్లతండా వాసులు సైతం ఇదే రోడ్డు మార్గం నుంచి వెళ్లాల్సి ఉంటుంది. వీరంతా నిత్యం కాట్రపల్లికి అక్కడి నుంచి కేసముద్రం మండల కేంద్రంతోపాటు వివిధ ప్రాంతాలకు పనులపై వెళ్తుంటారు. కేసముద్రం నుంచి కాట్రపల్లి వరకు బీటీ రోడ్డు ఉండగా కాట్రపల్లి నుంచి మూడు కిలోమీటర్ల


కంకర తేలి బురదమయంగా మారిన భవానిగడ్డతండా రోడ్డు

దూరంలోని భవానిగడ్డ తండాకు మాత్రం కంకర తేలిన రోడ్డు ఉంది. దశాబ్దాల క్రితం డొంకదారిపై కంకర రోడ్డును వేశారు. ఆ తర్వాత ఈ రోడ్డును పట్టించుకున్న నాథుడే లేడు. దీంతో వేసవి కాలంలో దుమ్ము, వర్షాకాలంలో బురదతో నానా అగచాట్లు పడుతున్నారు. ఇక మండల కేంద్రం నుంచి ఎవరైనా అధికారి, ఉద్యోగి తండాకు వెళ్లాలంటేనే రోడ్డును చూసి వెనుకంజ వేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చిన ప్రజాప్రతినిధులు రోడ్డు వేయిస్తామని హామీలిస్తున్నప్పటికీ ఆచరణలోకి రావడం లేదు. సరియైన రోడ్డు లేక వందలాది మంది గిరిజనులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తండాల వాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భవనిగడ్డ తండాతోపాటు శివశంకర్‌నగర్, జిల్లెల్ల తండాలకు బీటీ రోడ్డు నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలి

జల్లె సుమలత, సర్పంచ్, కాట్రపల్లి



కాట్రపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని భవానిగడ్డ, శివశంకర్‌నగర్, జిల్లెల్ల తండాలకు బీటీ రోడ్డు వేయాలి. గతంలో ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చినప్పటికీ రోడ్డు మంజూరు కాలేదు. గిరిజనుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే బీటీ రోడ్డును మంజూరు చేసి పనులు ప్రారంభించాలి.

తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం

మానుకోట ఆర్డీవో భాస్కర్‌రావు

మహబూబాబాద్ టౌన్ : తల్లి పాలే బిడ్డకు ఎంతో శ్రేష్ఠకరమని మానుకోట ఆర్డీవో భాస్కర్‌రావు అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం తల్లులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్డీవో భాస్కర్‌రావు మాట్లాడుతూ తల్లి పాల సంస్కృతి రక్షణ, ప్రోత్సాహం, సహకారం అనే మూడు అంశాలు ముఖ్యమైనవని చెప్పారు. తల్లి పాలతో బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

అనంతరం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రామారావు, డాక్టర్ రాజేష్, సీడీపీవో నిర్మల, జడ్పీటీసీ మూల గుండ్ల వెంకన్న, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఆగస్టు 10 నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి'


మరుగుదొడ్ల నిర్మాణాలను ఓడీఎఫ్ ఇన్‌చార్జి సమ్మయ్యకు వివరిస్తున్న ఇన్‌చార్జి కమిషనర్ భాస్కర్‌రావు

మహబూబాబాద్ టౌన్ : ఆగస్టు 10 నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసి బహిరంగ మలవిసర్జన రహిత మునిసిపాలిటీగా మహబూబాబాద్‌ను ప్రకటించాలని హుజూరాబాద్ మునిసిపల్ కమిషనర్ ఓడీఎఫ్ మానుకోట ఇన్‌చార్జి సమ్మయ్య అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో గురువారం మరుగుదొడ్ల నిర్మాణాల పురోగతిపై మునిసిపల్, మెప్మా సిబ్బందితో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. శుక్రవారం నుంచి పట్టణంలో భవన నిర్మాణ కార్మికులు మరుగుదొడ్ల నిర్మాణాలు మాత్రమే చేపట్టే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మునిసిపాలిటీలు, గ్రామాలను బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, అందుకు అనుగుణంగా అధికారులు పని చేయాలన్నారు. ఈవిషయంలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసన్నకుమార్, మునిసిపల్ ఇన్‌చార్జి కమిషనర్ భాస్కర్‌రావు, మోప్మా అధికారిణి విజయ పాల్గొన్నారు.

తీజ్ పండుగను ఘనంగా నిర్వహించాలి

ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య నెహ్రూనాయక్

నెల్లికుదురు : బంజారాలు ఈనెల 4 నుంచి 13 వరకు తీజ్ పండుగను తండాలలో ఘనంగా నిర్వహించుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య నెహ్రూనాయక్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఐక్యతకు ప్రతీకగా జరుపుకునే తీజ్ పండుగకు ప్రభుత్వం అధిక నిధులు విడుదల చేయాలన్నారు. రోజురోజుకు తండాలలో తీజ్ పండుగకు ఆదరణ తగ్గుతోందని, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ఆగస్టు నెలలో ప్రారంభమయ్యే తీజ్ పండుగ తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలనాని పిలుపునిచ్చారు. తండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించాలన్నారు. జిల్లాలో అధిక శాతం గిరిజనులు ఉన్నారని, తండాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు శంకర్‌నాయక్, గుగులోతు వెంకన్న, అశోక్, మంగ్యానాయక్, ప్రకాష్‌నాయక్, హనుమనాయక్ తదితరులు పాల్గొన్నారు.


నెల్లికుదురు సమావేశంలో మాట్లాడుతున్న నెహ్రూనాయక్

ప్రభుత్వ పండుగగా గుర్తించాలి...

కేసముద్రం : గిరిజనుల సంప్రదాయ పండుగైన తీజ్‌ను ప్రభుత్వ పండుగగా గుర్తించి నిధులు, సెలవులు మంజూరు చేయాలని సేవాలాల్ యువసేన జిల్లా కన్వీనర్ గుగులోత్ సుభాష్ డిమాండ్ చేశారు. పెనుగొండ శివారు మర్రితండాలో గురువారం జరిగిన సమావేశంలో సేవాలాల్‌కు అనుబంధంగా యువసేన కమిటీని నియమించారు. ఈ కమిటీ జిల్లా కోకన్వీనర్లుగా వాంకుడోత్ సమ్ము, లక్ష్మణ్, గుగులోత్ రాజశేఖర్, మహేందర్‌లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ కళాశాలకు కుర్చీల బహూకరణ

కేసముద్రం : కేసముద్రం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.5వేల విలువైన కుర్చీలను గురువారం క్లబ్ బాధ్యులు బహూకరించారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ చిర్రయాకాంతంగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలకు తన సొంత ఖర్చులతో క్లబ్ అధ్యక్షుడు ప్రభుకిరణ్ కుర్చీలను అందించడం అభినందనీయమన్నారు. ప్రతీ ఒక్కరు తమ సంపాదనలో కొంత సామాజిక సేవ కోసం వినియోగించాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వోలం ప్రభుకిరణ్, పూర్వ అధ్యక్షులు యర్నం శ్రీరాములు, చీదరి ఆనంద్, గంజి వీరేందర్‌రెడ్డి, మంచెన సతీష్, చిన్నాల కట్టయ్య, ప్రిన్సిపాల్ సునీత, లెక్చరర్లు పాల్గొన్నారు.



కుర్చీలను బహూకరిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలిగా సాగరిక



కేసముద్రం : వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలిగా విలేజి కేసముద్రానికి చెందిన మట్టె సాగరికను నియమిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు గందాడి అచ్చిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడితోపాటు మండల అధ్యక్షుడు బషీర్‌ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ కల్వల అధ్యక్షుడిగా శ్రీనివాస్


గండి శ్రీనివాస్, శ్రీను

కేసముద్రం : మండలంలోని కాంగ్రెస్ పార్టీ కల్వల గ్రామ అధ్యక్షుడిగా గండి శ్రీనివాస్‌ను నియమిస్తున్నట్లు గూడూరు బ్లాక్ కోఆర్డినేటర్ గుగులోత్ దస్రూనాయక్ గురువారం ప్రకటించా రు. ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి శ్రీను, ఉపాధ్యక్షుడిగా బేతు అశోక్, సహాయ కార్యదర్శులుగా ఉపేంద్రాచారి, జల్లె సమ్మయ్య, డొనికెని వీరస్వామి, కోశాధికారిగా వేముల మల్లేషం, గంట సుధాకర్‌రెడ్డి, అరిపల్లి గుట్ట య్య, గౌరవ సలహాదారులుగా పెరటి వెంకట్రాంనర్స య్య, చింతనూరి రాజయ్య, గంట శ్రీనివాస్‌రెడ్డి, మూరగుండ్ల గాలయ్యలను నియమించినట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన డీసీసీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రావుల రవిచందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

వృథాగా వంటగది షెడ్డు

గూడూరు : గూడూరులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని వంటగది రేకుల షెడ్డు కొన్నేళ్లుగా వినియోగంలో లేక శిథిలావస్థకు చేరుకుంటోంది. రేకుల షెడ్డు అపరిశుభ్రంగా ఉండి వర్షానికి ఉరుస్తుండడంతో మధ్యాహ్న భోజనాన్ని మరో భవనంలోని ఆవరణలో మహిళలు వండుతున్నారు. వర్షాకాలంలో వంటలు బయట వండడం ఇబ్బందిగా ఉన్నదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వంటగది రేకుల షెడ్డుకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.


గూడూరు ప్రాథమిక పాఠశాలలో వృథాగా ఉంటున్న వంటగది షెడ్డు

సర్వే నెంబర్లపై క్షేత్రస్థాయి పరిశీలన

దంతాలపల్లి: మండలంలోని ఆగపేట శివారు తూర్పుతండా, మేగ్యతండా, దుబ్బతండా, దాట్ల, బీరిశెట్టిగూడెం, బొడ్లాడ, నిదానపురం, రామానుజపురం, కుమ్మరికుంట్ల, గ్రామాల్లో గురువారం రెవెన్యూ అధికారులు సర్వేనెంబర్ల ప్రకారం క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ దేవాప్రసాద్‌రావు మాట్లాడుతూ రైతుల భూములు ఏసర్వే నెంబర్లలో ఉన్నాయి. ఎంత భూమి ఉందనే విషయంపై పరిశీలన చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గిర్దావర్ వేనుగోపాల్, సీనియర్ అసిస్టెంట్ రాజేందర్, వీఆర్‌వోలు రమేష్, లావణ్య, రాంచంద్రయ్య, అశోక్, నారాయణ, వీఆర్ఏలు మధు, వెంకన్న పాల్గొన్నారు.

శిథిలావస్థలో పీఏసీఎస్ భవనాలు


నర్సింహులపేటలో శిథిలావస్థకు చేరిన భవనం


ఆగాపేటలో నిరుపయోగంగా ఉన్న సొసైటి భవనం

దంతాలపల్లి: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాలు శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఉమ్మడి మండలం నర్సింహులపేటతోపాటు, దంతాలపల్లిలోని ఆగపేటలో 1987 ఆగస్టు 30న నాటి దివంగత ఆంధ్రప్రదేశ్ సహకార మంత్రి నెమరుగొమ్ముల యతిరాజారావు ఆయా భవనాలను ప్రారంభించారు. అందులో నర్సింహులపేట భవనం శిథిలావస్థకు చేరగా, దంతాలపల్లి మండలంలోని ఆగపేట భవనం నిరూపయోగంగా మారింది. ఉమ్మడి మండలంలోని 21 గ్రామాలకు గాను ఆగపేట, నర్సింహులపేటలో నిర్మించిన భవనాలను 1995లో విలీనం చేశారు. అప్పటి నుంచి సహకార బ్యాంకుకు ఒక్కరు మాత్రమే చైర్మన్‌గా ఉంటున్నారు. సీఈవో కూడా ఒక్కరే ఉండడంతో రెండు మండలాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే సబ్సిడీ విత్తనాల కోసం దంతాలపల్లి మండలవాసులు నర్సింహులపేట మండల కేంద్రానికి పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొంది.

ఇబ్బందులు పడుతున్న సిబ్బంది

నర్సింహులపేటలో ఉన్న భవనం పెచ్చులు ఊడిపోవడంతో సిబ్బంది ఎప్పుడు ఏప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నూతన భవన నిర్మాణం చేపట్టాలని, ఆగపేటలోని సహకార సంఘం భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని మండల రైతులు కోరుతున్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డీవో కృష్ణవేణి

తొర్రూరు(పెద్దవంగర): ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఆర్‌డీవో కృష్ణవేణి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికల కోసం స్థలాలను గుర్తించాలన్నారు. డబుల్ బెడ్‌రూం గృహాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. మండల పరిధిలో బొమ్మకల్, ఉప్పరగూడెం గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను తక్షణం గుర్తించాలని కోరారు. హరితహారం పథకాన్ని విజయవంతం చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెద్దవంగర సర్పంచ్ జ్యోతిర్మయి సుధీర్, తహసీల్దార్ ప్రభాకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

నర్సింహులపేట: గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో అలువాల గవ్వరాజు అన్నారు. గురువారం ఐకేపీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ క్షేత్రసహాయకులకు, ఐకేపీ సీఏలు, సీసీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాల వారిగా నిర్మాణాల వివరాలను తెలుసుకున్నా అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులతో సంయుక్తంగా వ్యవహరించి ప్రభుత్వ లక్ష్యాన్ని చేధించాలన్నారు. అనంతరం కొమ్ములవంచ గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం సంజీవరావు, ఎంజే రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, టీఏలు, సీఏలు పాల్గొన్నారు.

పెద్దనాగారంలో వైద్యశిబిరం

నర్సింహులపేట: మండలంలోని పెద్దనాగారం గ్రామంలో బాల వికాస ఆధ్వర్యంలో సర్పంచ్ కొమ్ము ఉపేంద్ర పుల్లయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టేకుల యాదగిరిరెడ్డి పర్యవేక్షణలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. తొర్రూరు వైద్యులు అజయ్‌కుమార్ 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, ఈవా, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

మరిపెడ: విద్యార్థులు కష్టంతో కాకుండ ఇష్టంతో చదవాలని వాసవీ క్లబ్ మండల అధ్యక్షుడు వంగపల్లి భరత్‌కుమార్ అన్నారు. గురువారం మోడల్ స్కూల్‌లో గత సంవత్సరం పదోతరగతిలో 9.6 గ్రేడింగ్ పాయింట్ల సాధించిన 7గురు విద్యార్థులకు రూ. 17వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తి పవిత్రమైందన్నారు. ప్రతి విద్యార్థి ఈ సంవత్సరం పదికి పది గ్రేడింగ్ పాయింట్లు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇలియట్ ప్రేమ్, దారం నాగేశ్వరరావు, బొనగిరి సురేష్, తల్లాడ చంద్రమోహన్, నరేష్, బాలకృష్ణ, గణేష్, ఎస్ఎంసీ చైర్మన్ వెంకన్న పాల్గొన్నారు.

టీడీపీ, సీపీఎం నుంచి టీఆర్ఎస్‌లో చేరిక

మరిపెడ: మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన టీడీపీ, సీపీఎం కార్యకర్తలు 60 మంది పులుసు వెంకన్న, రవి, లింగన్న, సైదులు, రేఖ సత్తయ్య, శ్రీను, బాబు ఆధ్వర్యంలో గురువారం ఉగ్గంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.

తండాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి

దంతాలపల్లి: మండలంలోని గిరిజన తండాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని తెలంగాణ బంజార సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సజ్జన్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తండాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో గిరిజనులు వైద్యానికి నోచుకోవడం లేదన్నారు.

పారిశుధ్యంపై అవగాహన పెంపొందించాలి

దంతాలపల్లి: పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సీహెచ్‌వో బోడ బాలాజీనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు ఆగపేట, కుమ్మరికుంట్ల, దాట్ల గ్రామంలో పారిశుధ్య పనులు పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వెంకన్న, సత్యనారాయణ, ఏఎన్ఎంలుకళావతి, సుభద్ర, కల్పన,వసుమతి పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతను ఉప సహరించుకోవాలి


మరిపెడలో ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

మరిపెడ: గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని వెంటనే ఉపసహరించుకోవాలని సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో గురువారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా ఆపార్టీ టౌన్ కార్యదర్శి బాణాల రాజన్న మాట్లాడుతూ దశల వారిగా అన్నీ సబ్సిడీలను ఎత్తివేస్తూ ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ప్రతి నెల నాలుగు రూపాయల చొప్పున గ్యాస్ ధరలను పెంచడాన్ని ఖండించారు. కార్యక్రమంలో నలబోలు లక్ష్మారెడ్డి, వీరయ్య, తప్పెట్ల వెంకన్న, నందిపాటి వెంకన్న, పరుశురాములు పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీని కొనసాగించాలి : సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

పేద, మధ్య తరగతి ప్రజలు వినియోగిస్తున్న వంటగ్యాస్ సబ్సిడీని కొనసాగించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు కోత విధిస్తున్న బీజేపీ ప్రభుత్వం అచ్చేదిన్ ఇవ్వేనా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా నాయకులు మారగాని బాలకృష్ణ, రమేష్, ప్రసాద్, యాకయ్య, సురేష్ పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: పేద, మధ్యతరగతి ప్రజలు వినియోగించే వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో తహసీల్దార్ దేవాప్రసాదరావుకు వినతిపత్రంను అందజేశారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ సంక్షమ పథకాలను రద్దు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, ఊడ్గుల రాములు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను నూతన భవనంలోకి మార్చాలి

మరిపెడ: శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తక్షణమే నూతన భవనంలోకి మార్చాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం కళాశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల భవనం పైపెచ్చులు ఊడిపడడంతో విద్యార్థులకు ప్రాణపాయం తప్పిందన్నారు. ఆందోళన వద్దకు ఎంపీడీవో శ్యాంసుందరమూర్తి చేరుకుని వీలైనంత త్వరగా మారుస్తామన్నారు. కార్యక్రమంలో రఫీ, అనిల్, రమేష్, శ్రీకాంత్, మణిరత్నం, సంతోష్, పుష్పలత, శారద పాల్గొన్నారు.


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆందోళన నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

త్వరలో రోడ్డు పనులు ప్రారంభం

నర్సింహులపేట: మండలంలోని పెద్దనాగారం గ్రామ శివారు గంగమ్మ ఆలయం నుంచి గోపతండా వరకు త్వరలో బీటీ రోడ్డు పనులు ప్రారంభం కానున్నట్లు పంచాయతీరాజ్ డీఈ విద్యాసాగర్ తెలిపారు. గురువారం రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సీడీఎఫ్ నిధుల నుంచి రూ.5 లక్షల వ్యయంతో సుమారు 300 మీటర్ల వరకు రోడ్డు పనుల నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టేకుల యాదగిరిరెడ్డి, గుజివీరస్వామి, ఎస్ఎంసీ చైర్మన్ పాపయ్య, సురేష్, వెంకన్న, యాకయ్య, రాములు, వీరన్న, గోప, లచ్చు, శ్రీను పాల్గొన్నారు.

పెద్దనాగారంలో వరుణదేవుడికి పూజలు

నర్సింహులపేట: వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మండలంలోని పెద్దనాగారంలో సర్పంచ్ కొమ్ముఉపేంద్ర పుల్లయ్య, ఉపసర్పంచ్ సప్పిడివెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వరుణదేవుడికి పూజలు నిర్వహించారు. ప్రజలు సామూహికంగా ఎండలో బండరాయిపై చల్లిన పాయసంను నాలుకతో అద్దుకుంటూ పూజలు చేశారు. కార్యక్రమంలో పాక ఉప్పలయ్య, గుజి వీరస్వామి, బానాల ప్రవీణ్, కొమ్ము అనిల్, లక్ష్మణ్, వీరన్న, యాకయ్య, కిరణ్, వెంకన్న, ఐలయ్య, పాపయ్య, మధు, తదితరులు పాల్గొన్నారు.

డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

తొర్రూరు: పాఠశాల విద్యలో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నందిపాటి కిరణ్ కోరారు. గురువారం పట్టణ కేంద్రంలో ఎంఈవో మహంకాళి బుచ్చయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిటెన్షన్ విధానం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం తక్షణం నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. శివప్రసాద్, దిలిప్, శేఖర్, హరీష్ పాల్గొన్నారు.

తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

తొర్రూరు(పెద్దవంగర): తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని పెద్దవంగర సర్పంచ్ జ్యోతిర్మయి అన్నారు. గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీలు, అంగన్‌వాడీలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారంతీసుకోవాలనికోరారు. మంజుల, రేణుక, లత పాల్గొన్నారు.

టీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా సారయ్య



తొర్రూరు: తెలంగాణ సోషల్ సర్వీస్ జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన తూర్పాటి సారయ్యను నియమిస్తూ ఆసంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పాలిశెట్టి శ్రీనివాసరావు గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ టీఎస్ఎస్ బలోపేతం కోసం జిల్లా వ్యాప్తంగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలకు అదనపు తరగతి గదులు

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రెండు అదనపు తరగతి గదులను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తెలిపారు. జమాండ్లపల్లి పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సరిపోను తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నట్లు పాఠశాల హెచ్‌ఎం పీజే వివేకనంద, సర్పంచ్ చిట్యోజు రమాదేవి తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. సర్వశిక్షాభియాన్ నిధుల నుంచి సుమారు రూ.14 లక్షల నిధులను మంజూరు చేసి తరగతి గదుల పనులు త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. ఆయన వెంట గోనె శ్రీపతి, కుక్కముడి వెంకన్న, మహేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, క్రాంతి, సురేష్, గోపి ఉన్నారు.

వామ్మో వానరాలు..!

జిల్లా కేంద్రంలో కోతుల బీభత్సం

బెంబేలెత్తుతున్న జనం



● మహబూబాబాద్ టౌన్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కోతుల బెడద తీవ్రమవుతోంది. కొంతకాలంగా కోతులు నానా బీభత్సం సృష్టిస్తున్నాయి. పట్టణంలోని అన్ని వీధుల్లో ఇళ్లలోకి ప్రవేశించి వస్తువులను చిందరవందర చేస్తున్నాయి. అంతే కాకుండా దారి వెంట వెళ్లే వారిపై కూడా దాడులు చేస్తూ తీవ్రంగా గాయపరుస్తున్నాయి. చేతిలో కవర్లు ఉంటే చాలు.. వారిపై దాడి చేసి చేతుల్లో ఉన్న సామానులు లాక్కెళ్తున్నాయి. ఎదురు తిరిగితే గాయపరుస్తున్నాయి. ఉదయం వేళల్లో చిన్నారులు, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే జంకుతున్నారు. దారి పొడవునా కోతులు సంచరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గతంలో చిన్నారులను సైతం గాయపర్చిన సంఘటనలు లేకపోలేదు. ఈ ఘటనల దృష్టిలో పెట్టుకుని గత సంవత్సరం కోతుల బెడదను తట్టుకోలేక మునిసిపల్ పాలక మండలి కొన్ని వీధుల్లో కోతులను పట్టించి అడవుల్లో వదిలేయడానికి కొంత నిధిని కేటాయించారు. అనుకున్న దాని కంటే బడ్జెట్ పెరగడంతో కొన్ని వార్డుల్లో మాత్రమే కోతులను పట్టి మధ్యలోనే నిలిపివేశారు. అప్పట్లో కొంత తగ్గుముఖం పట్టినప్పటికీ మళ్లీ తాజాగా విజృంభిస్తున్నాయి. ఇటీవల కాలంలో వ్యక్తులపై దాడులు పెరిగాయి. దీంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కోతుల బెడదను నివారించడానికి మునిసిపల్ పాలకమండలి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలను కోరుతున్నారు.

'గ్యాస్ సబ్సిడీని ఎత్తివేస్తే ఆందోళనలు'



గ్యాస్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఐ, మహిళా సమాఖ్య నేతలు

మహబూబాబాద్ టౌన్ : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి.అజయ్, భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి హెచ్చరించారు. గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌తో మహబూబాబాద్ గ్యాస్ ఆఫీస్ ఎదుట సీపీఐ, ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో నిత్యావసర సరుకుల ధరలను అదుపులో చేయడంలో విఫలమైందన్నారు. నోట్ల రద్దు, జీఎస్టీతో పేదలపై భారం మోపిందని పేర్కొన్నారు. గ్యాస్ సబ్సిడీని యథావిధిగా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు పెరుగు కుమార్, పాండురంగాచారి, చింతకుంట్ల వెంకన్న, యాకాంబ్రం, వెలుగు శ్రావణ్, రాగం మల్లయ్య, పాల్, రవి, రమేష్ పాల్గొన్నారు.

మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

మానుకోట షీ టీం ఎస్సై మోహన్‌బాబు



మహర్షి విద్యాలయంలో షీటీంపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై మోహన్‌బాబు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలుంటాయని మహబూబాబాద్ షీటీం ఎస్సై మోహన్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని మహర్షి విద్యాలయంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఈవ్ టీజింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలతో ఎవరైనా అసభ్యంగా మాట్లాడితే షీటీంకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పట్టణంలో షీటీం పోలీసులు మఫ్టీలో తిరుగుతున్నారని చెప్పారు. అసభ్యంగా ప్రవర్తించే వారి వివరాలు డయల్ 100, వాట్సాప్ నంబర్ 8333923847కు తెలియజేయాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుధా అర్జున్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మనోహర్, ఏవో వెంగళ్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఫాతిమా పాఠశాలలో విద్యార్థులకు షీటీం పోలీసుల విధులపై అవగాహన కల్పించారు.

'పాఠశాలల నిర్వహణకు అదనపు నిధులు కేటాయించాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు అధిక నిధులు కేటాయించాలని ఎస్టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకల యల్లయ్య కోరారు. జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతీ ప్రాథమిక పాఠశాల నిర్వహణకు ప్రభుత్వం రూ. 5000 మాత్రమే విడుదల చేస్తోందని తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.25 వేలు నిధులు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో జీఆర్. మూర్తి, లక్ష్మణ్, రవీందర్, ఖాజా పాల్గొన్నారు.

ఎంఈవో సెలవులో.. బిల్లులు పెండింగ్‌లో

గూడూరు : గూడూరు ఎంఈవో చీర భిక్షపతి ఆగస్టు నెల ఒకటో తేదీ నుంచి వ్యక్తిగత కారణాలతో సెలవు పెట్టి వెళ్లిపోవడం, ఇన్‌చార్జి బాధ్యతలను ఎవ్వరికీ ఇవ్వకపోవడంతో విద్యావలంటీర్ల వేతనాలు, మధ్యాహ్న భోజన బిల్లులు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎంఈవో సెలవులో వెళ్లడంతో గదికి నిత్యం తాళం వేసి ఉంటుండగా, సిబ్బంది మాత్రం మరో గదిలో విధులను నిర్వహిస్తున్నారు. కాగా, ఉపాధ్యాయుల జూలై నెల వేతనాలు వారి ఖాతాల్లో పడడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి బిల్లులు అందక మహిళలు తీవ్ర ఇక్కట్లకు గురవుతూ బుధవారం గూడూరు వచ్చిన డీఈవో నాగేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. నవంబర్ వరకు నిధులు మంజూరయ్యాయని, వెంటనే అందిస్తామని హామీ ఇచ్చారు.



గూడూరులో తాళం వేసి ఉన్న ఎంఈవో గది

నాటిన మొక్కలను బతికించుకుంటాం

ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి పీరయ్య



మహబూబాబాద్ మంద కొమరమ్మ నగర్‌లో మొక్కలు అందజేస్తున్న జీవవైవిధ్య కమిటీ



జమాండ్లపల్లిలో మొక్కలను పంపిణీ చేస్తున్న నేను సైతం వ్యవస్థాపక కార్యదర్శి సలీమా

మహబూబాబాద్ టౌన్ : నాటిన ప్రతీ మొక్కను బతికించుకొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడదామని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని మంద కొమరమ్మ నగర్‌లో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో గురువారం మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీరయ్య మాట్లాడుతూ కొమరమ్మ నగర్‌లో నాటిన ప్రతీ మొక్కను సంరక్షించుకునే బాధ్యత తమదేనని చెప్పారు. మొక్కలను పెంచి భావితరాలకు అడవులను అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యుడు దైద వెంకన్న, వికాస్ కాలేజ్ కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు, సారంగపాణి, ధర్మారపు కనకయ్య, సురుగు ఐలయ్య, భిక్షపతి, పద్మ, యాకమ్మ, కైక, రజియా, కళమ్మ పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ చేసిన 'నేను సైతం'...

మహబూబాబాద్ రూరల్ : హరిత దీక్షలో భాగంగా 'నేను సైతం' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేస్తూ నాటిస్తున్నారు. అందులో భాగంగానే 34వ రోజు మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి గ్రామంలో గురువారం మొక్కలను పంపిణీ చేశారు. ఆ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సలీమా భూజాన కావడి వేసుకుని మొక్కలను మోస్తూ ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 90 రోజుల పాటు హరిత దీక్షను చేపడుతున్నామని, ప్రతి రోజు మొక్కలను పంపిణీ చేయడమే కాకుండా నాటించి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 6800 పండ్ల మొక్కలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ సుబాని, ఆరిపాక రాజేష్, రాకేష్, శ్రీను, హేమంత్, సాగర్, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల అందజేత

నెల్లికుదురు : మండలంలోని చిన్ననాగారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు అజీమున్నీసా ఉచితంగా టై, బెల్టులు అందజేశారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచడానికి, ప్రోత్సహించడానికి టై, బెల్టులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కల్పన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'దళితులపై దాడులు అరికట్టాలి'

కేసముద్రం : రాష్ట్రంలో దళితులపై రోజురోజుకు పెరిగిపోతున్న దాడులను అరికట్టాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కుర్ర మహేష్ డిమాండ్ చేశారు. కేసముద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం, నేటితరం కర్తవ్యం అంశంపై ఈనెల 5న జరిగే మండల స్థాయి సదస్సుకు అందరూ హాజరుకావాలని కోరారు. ఆయన వెంట ఎల్లయ్య, కొమ్ము రవి, యాకాంబ్రం, సుధాకర్, జంపయ్య, వెంకన్న ఉన్నారు.

రైతురాజ్యం కూరగాయలకు భలే గిరాకీ

గూడూరు : రోజు రోజుకు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో రైతురాజ్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూరగాయలకు భారీ స్పందన లభిస్తోంది. గూడూరులోని అంబేద్కర్ సెంటర్‌లో గురువారం రైతురాజ్యం ప్రతినిధులు కూరగాయల షాపును ఏర్పాటు చేసి విక్రయించారు. బెండకాయ కిలో రూ.25, ఆలుగడ్డ రూ.10, గోరుచిక్కుడు రూ.40, మిర్చి రూ.50, బుడంకాయ రూ.44, కాకర రూ.40, బీరకాయ రూ.40, టమాట రూ.45, దోసకాయ రూ.25, దొండకాయ రూ.25 చొప్పున విక్రయాలు కొనసాగించారు. దీంతో పరిసర గ్రామాల ప్రజలు కూరగాయలను కొనుగోలు చేశారు. మొదట్లో రైతురాజ్యం కూరగాయలు విక్రయిస్తున్న వారిని స్థానిక కూరగాయల వ్యాపారులు అడ్డుకొని అభ్యంతరం తెలిపారు. తాము రైతురాజ్యం సంస్థ నుంచి వచ్చామని, గుర్తింపు కార్డులు చూపి ప్రతినిధులు విక్రయాలు కొనసాగించారు.



పరిశ్రమలు స్థాపించండి

❖ నిరుద్యోగులకు ప్రోత్సాహం అందిస్తాం ❖ కలెక్టర్ ప్రీతిమీనా



సమావేశానికి హాజరైన జిల్లా పరిశ్రమల అభివృద్ధి కమిటీ సభ్యులు (ఇన్‌సెట్) కలెక్టర్ ప్రీతిమీనా

మహబూబాబాద్ టౌన్: నిరుద్యోగులు పరిశ్రమలను స్థాపించుకుని ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలను సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రీతిమీనా అన్నారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం జిల్లా పరిశ్రమల అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న టీ ప్రైడ్, టీఎస్ ఐపాస్ పథకాల ద్వారా పరిశ్రమలు స్థాపించే ఎస్సీ, ఎస్టీలకు 35నుంచి 45 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకాలపై తగు ప్రచారం నిర్వహించి నిరుద్యోగులు జిల్లాలో పరిశ్రమలు, ఫౌల్ట్రీ ఫారా లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సాహించాలన్నారు. తెలంగాణ ప్రైడ్ పథకం ద్వారా మొత్తం 29 ప్రతిపాదనలు రాగా అందులో 28 రవాణాకు ఒకటి పౌల్ట్రీ ఫారం కోసం వచ్చాయని తెలిపారు. ఐపాస్ కింద ఆన్‌లైన్‌లో 23 ప్రతిపాదనలకు దరఖాస్తులు రాగా 17 అనుమతులను కమిటీ మంజూరు చేసిందన్నారు. మిగతా ఆరు వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వీరేశం, కమిటీ సభ్యులు జేసీ దామోదర్ రెడ్డి, ఆర్డీవోలు భాస్కర్‌రావు, కృష్ణవేని, జిల్లా రవాణాధికారి భద్రునాయక్, గనుల శాఖాధికారి రామాచారి పాల్గొన్నారు.

'మహేష్‌ను వెంటనే విడుదల చేయాలి'

బయ్యారం : హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పీడీఎస్‌యూ ప్రధానకార్యదర్శి మహేష్‌ను చిక్కడపల్లి పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకొని అరెస్టు చూపకుండా రాజకీయం చేస్తున్నారని పీడీఎస్‌యూ జిల్లా నాయకులు మధు ఆరోపించారు. మహేష్‌ను వెంటనే కోర్టులో హాజరుపర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీసుల దుశ్చర్యను నిరసిస్తూ గురువారం బయ్యారంలో నిరసన ప్రదర్శన చేపట్టి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇబ్రహింపట్నం దగ్గర శ్రీ ఇందూ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య సంస్థ వేధింపులు తాళలేక ఒక అమ్మాయి ఆత్మహత్యకు పాల్పడిందని దానికి నిరసనగా అమ్మాయి తల్లిదండ్రులతో కలిసి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మహేష్ ఆందోళన చేయగా.. పోలీసులు మహేష్‌పై 153, 354 సెక్షన్ల కింద అక్రమంగా కేసులు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అనంరతం పోలీసులు కళాశాల యాజమాన్యంతో కుమ్మక్కై మహేష్‌పై అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. కళాశాల యాజమాన్యాన్ని కాపాడేందుకే పోలీసులు కక్షపూరితంగా పీడీఎస్‌యూ నాయకులపై కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: వాసుకి
ఎస్-2 సినిమాస్: గౌతంనందా, నిన్నుకోరి, ఫిదా, ముబారకన్, డున్‌కిర్క్
వెంకట్రామ: దండుపాళ్యం -2
రాధిక: డీజే దువ్వాడ జగన్నాథమ్
రామ్: ఫిదా
లక్ష్మణ్: ముబారకన్
జెమిని స్క్రీన్-1: గౌతంనందా
జెమిని స్క్రీన్-2: నిన్నుకోరి
రామకృష్ణ: నాకు నేనే

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: గౌతంనందా
శ్రీ విజయ: నిన్నుకోరి
శ్రీదేవి మాల్: నిన్నుకోరి, గౌతంనందా
శ్రీదేవి మాల్: ఫిదా, వాసుకి
శ్రీదేవి మాల్: ముబారకన్

కాజీపేట

భవాని: ఫిదా
శాంభవి: గౌతంనందా

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : గౌతమ్‌నందా
లక్ష్మి : ఫిదా
వెంకట్రామ : బాహుబలి-2
శ్రీనివాస : మాయమాల్

కేసముద్రం

మోహన్ : గౌతమ్‌నందా

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్

శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : ఫిదా
అశ్విని : గౌతమ్‌నంద
వెంకటేశ్వర : నిన్నుకోరి

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



కోట మరమ్మతు పనులకు శంకుస్థాపన చేస్తున్న టూరిజం చైర్మన్ పేర్వారం రాములు

రూ.3కోట్లతో పాపన్న కోటకు మరమ్మతులు

పనులను ప్రారంభించిన టూరిజం చైర్మన్ పేర్వారం రాములు

రఘునాథపల్లిరూరల్(జనగామజిల్లా): రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న కోటను రూ.3కోట్లతో సుందరీకరించనున్నారు. ఇందుకోసం టూరిజం చైర్మన్ పేర్వారం రాములు, ఆ సంస్థ ఎండీ క్రిష్టియానా చాంగ్‌టూ, పురావస్తు శాఖ డైరెక్టర్ విశాలక్ష్మి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కోట వద్ద మరమ్మతు పనులను ప్రారంభించారు. ఇందులో కోట చుట్టూ ఉన్న గోడను మరమ్మతు, గార్డెన్ ఏర్పాటు చేయడం, మధ్య భాగంలోని బురుజును మరమ్మతు చేసి మెట్లను పునఃరుద్ధరించడం, నిరంతరం సోలార్‌లైట్లు వెలిగే విధంగా పనులు చేపట్టనున్నట్లు పేర్వారం రాములు తెలిపారు. అంతేకాకుండా కోటలోఉన్న 300 మీటర్ల సొరంగ మార్గాన్ని దాదాపు 50మీటర్ల మేరకు పునఃరుద్ధరించనున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, టెండర్లు కూడా పూర్తయ్యాయని స్పష్టం చేశారు. అయితే మంజూరైన నిధుల్లో రూ.ఒక కోటి టూరిజం సంస్థ విడుదల చేయగా, మిగిలినరూ.2కోట్లు పురావస్తు శాఖ మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన, ఆర్డీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ అంజిరెడ్డి, టీఆర్ఎస్ ఇంచార్జీ మారుజోడు రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు పోకల శివకుమార్ పాల్గొన్నారు.

వ్యక్తిని చితకబాది చికిత్స చేయిస్తున్న ఎస్సై?

గోప్యంగా ఉంచుతున్న పోలీసులు

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ ఎస్సై ఒక వివాదంలో అదుపులోకితీసుకున్న తానంచర్ల గ్రామ శివారు రెడ్యాతండాకు చెందిన భూక్య హాలును చితకబాది జిల్లా ఖమ్మంలో వైద్య పరీక్షలు చేయించి స్థానికంగానే చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. బాధితుడు హాలు సోదరుడు బాలు విలేకరులకు అందజేసిన సమాచారం మేరకు తానంచర్లలో తీజ్‌పండుగ సందర్భంగా ఒక వివాదం చోటుచేసుకుంది. ఇందులో ప్రత్యర్థి ఫిర్యాదుతో హాలును రెండు రోజుల క్రితం మరిపెడ ఎస్సై అదుపులోకి తీసుకున్నాడు. విచారణ క్రమంలో అతన్ని చితకబాదినట్లు సోదరుడు ఆరోపిస్తున్నాడు. తీవ్రంగా దెబ్బలు తిన్న హాలుకు అనారోగ్య పరిస్థితులు తలెత్తాయి. ఖంగుతిన్న ఎస్సై వెంటనే అతన్ని గోప్యంగా ఖమ్మంకు పంపించి వైద్య పరీక్షలు చేయించారు. వైద్యుల సలహా మేరకు తిరిగి మరిపెడకు తీసుకువచ్చి స్థానిక ప్రైవేట్ క్లినిక్‌లో చికిత్స చేయిస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హాలు

బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు : డీఎస్పీ

భూక్య హాలును ఒక కేసు విషయంలో మరిపెడ ఎస్సై విచారించిన విషయం వాస్తవమేనని తొర్రూరు డీఎస్పీ రాజారత్నం చెప్పారు. అయితే అతన్ని చితకబాదిన విషయంలో వాస్తవం లేదని, హాలు తను చేస్తున్న దందాలు బయటకు రాకుండా ఉండేందుకు కావాలని పోలీసులనే బ్లాక్‌మెయిల్ చేస్తూ ఎస్సై కొట్టినట్లు దుష్ప్రచారం చేస్తున్నాడని వివరణ ఇచ్చారు.

డీసీసీబీ భవన నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్

హన్మకొండ టౌన్ : హన్మకొండ నక్కలగుట్టలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆవరణలో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణానికి కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. డీసీసీబీలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై చేపట్టిన విచారణలో భాగంగా నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఆవరణలో అసంపూర్తిగా ఉన్నటువంటి భవన నిర్మాణ పనులను నల్లబెల్లి కన్‌స్ట్రక్షన్స్‌కు, లీజ్ అగ్రిమెంటును జేబీఎన్ స్టోన్ క్రషర్స్‌కు డీసీసీబీ పాలకవర్గం అప్పగించడం జరిగింది. ప్రభుత్వానికి అందిన పిర్యాదులో నూతన భవన నిర్మాణ అగ్రిమెంట్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టిన అధికారి సూచన మేరకు రాష్ట్ర కోఆపరేటివ్ రిజిస్ట్రార్ నిర్మాణ పనులు నిలిపివేయడం జరిగింది. దీనిని సవాల్ చేస్తూ నలబెల్లి కన్‌స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కోర్టు కాంట్రాక్టర్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు తెలిసింది. ఈ విషయమై డీసీసీబీ ఇంచార్జీ సీఈవోను వివరణ కోరగా తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. లీవ్‌లో ఉన్నటువంటి సీఈవోను వివరణ కోరగా తనకు తెలియదని సమాదానం చెప్పడం విశేషం.

భూ ఆక్రమణ కేసులో ఐదుగురిపై కేసు

నిందితుల్లో మాజీ కౌన్సిలర్, ఆర్డీవో, తహసీల్దార్, వీఆర్వో

ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'

జనగామ, ఆంధ్రజ్యోతి : ఓ మాజీ సైనిక ఉద్యోగికి చెందిన భూమి ఆక్రమణ, నష్టపరిహారంస్వాహా విషయంలో ఆయన భార్య కోర్టులో దాఖలు చేసిన ప్రైవేట్ కేసుతో కోర్టు ఆదేశాల మేరకు జనగామపోలీసులు మాజీ కౌన్సిలర్ పులి స్వామి, జనగామ ఆర్డీవో ఎ.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ చెన్నయ్య, వీఆర్వో, మరో మహిళపై గురువారం వివిధసెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. భూఆక్రమణ, పరిహారం స్వాహ విషయమైఆర్డీవోతో పాటు పులి స్వామి, మరో ముగ్గురిపై కేసు నమోదు చేయాలని జనగామ కోర్టు ఏసీపీని ఆదేశించినట్లుగా 'ఆంధ్రజ్యోతి' మినీలో గత జూలై 20న వార్త ప్రచురితమైన విషయం విదితమే.

దీనిని జీర్ణించుకోలేని మాజీ కౌన్సిలర్ పులి స్వామి జనగామ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై జూలై 22న దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసంతో పాటు టౌన్ విలేకరి పాషాపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. బాధితుడు పాషా ఫిర్యాదు మేరకు పోలీసులు పులి స్వామిని వివిధ సెక్షన్ల కింద అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అలాగే భూ ఆక్రమణకు సంబంధించి కూడా కోర్టు ఆదేశాలు అమలు కాగా, పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

సీఐ ముస్కె శ్రీనివాస్ వివరాల ప్రకారం... జనగామ పట్టణంలోని ధర్మకంచ ప్రాంతానికి చెందిన గడ్డం నర్సింహ అనే మాజీ సైనిక ఉద్యోగికి ప్రభుత్వం మండలంలోని యశ్వంతాపురం వద్ద జాతీయ రహదారి పక్కన సర్వే నంబర్లు 82/1, 82/2లో 2.30 ఎకరాల భూమిని కేటాయించింది.2001లో తన భూమిని పులి స్వామి, పులి విజయలక్ష్మి అనే వ్యక్తులు ఆక్రమించారంటూ గడ్డం నర్సింహ కోర్టులో కేసు దాఖలు చేశారు. హైకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేయడంతో ఆ భూమి కోర్టు ఆధీనంలో ఉంది. 2008లో నర్సింహ మరోసారి వేసిన పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈక్రమంలో నర్సింహ అనారోగ్యంతో మృతి చెందాడు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నర్సింహకు ప్రభుత్వం కేటాయించిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. తనకు రావాల్సిన నష్టపరిహారాన్ని కోర్టులో కేసు నడుస్తున్నందున కోర్టుకు జమ చేయాలంటూ నర్సింహ భార్య గడ్డం కవిత కోర్టులో పిటిషన్ వేశారు. అట్టి పరిహారాన్ని పులి స్వామి, పులి విజయలక్ష్మి, ఆర్డీవో వెంకట్‌రెడ్డి, అప్పటి తహసీల్దార్ చెన్నయ్య, వీఆర్వో నర్సమ్మ కుట్రపన్ని తప్పుడు ధృవీకరణ పత్రాలతో పులి స్వామి పరిహారం మొత్తాన్ని కాజేశాడని, అధికారులు అతనికి సహకరించారంటూ కవిత కోర్టులో ప్రైవేట్ కేసు దాఖలు చేసింది.

కోర్టు ఆదేశాలతో ఐదుగురిపై కేసు..

గడ్డం కవిత కోర్టులో దాఖలు చేసిన ప్రైవేట్ పిటిషన్‌ను విచారించిన కోర్టు మాజీ కౌన్సిలర్ పులి స్వామి, పులి విజయలక్ష్మి, ఆర్డీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ చెన్నయ్య, వీఆర్వో నర్సమ్మపై కేసు నమోదు చేయాలని ఆదేశించిందని సీఐ ముస్కె శ్రీనివాస్ తెలిపారు.

ఈ మేరకు విచారణ జరిపి గురువారం పై ఐదుగురు వ్యక్తులపై క్రైం నంబర్ 305/2017 ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. అపరాధిత కుట్ర, ఫోర్జరీ, చీటింగ్, ఇతరుల ఆస్తిని దాయడం, నమ్మకద్రోహం, ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి నమ్మకద్రోహం చేయడం లాంటి 120బి, 467, 420, 424, 405, 406, 409 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని సీఐ ముస్కె శ్రీనివాస్ తెలిపారు.

ఉమ్మడి జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపికలు ప్రారంభం

వరంగల్ అర్బన్ స్పోర్ట్స్ : హన్మకొండలోని జేఎన్ స్టేడియంలో జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సబ్‌జూనియర్స్ సాఫ్ట్‌బాల్ బాలబాలికల ఎంపిక పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా వరంగల్ అర్బన్ జిల్లా డీవైఎస్‌వో ధనలక్ష్మి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిషత్ ఉంటుందన్నారు. జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి టి.రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 180 మంది బాలురు, 110 మంది బాలికలు పాల్గొన్నట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు వర్ధన్నపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సాంబశివరావు, కార్పొరేటర్ డిన్నా, ఎన్.రవీందర్, పీఈటీలు, కోచ్‌లు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీవైఎస్‌వో ధనలక్ష్మి

వరంగల్ రైల్వేస్టేషన్‌లో బేస్ కిచెన్‌కు స్థల పరిశీలన

గిర్మాజిపేట(వరంగల్) : భారతీయ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ)వరంగల్ రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేస్తున్న బేస్ కిచెన్(రైల్వే ప్రయాణికుల ఆహార వంటశాల)కు రైల్వే ఉన్నతాధికారుల బృందం గురువారం స్థల పరిశీలన చేసింది. దక్షిణమధ్య రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సుమిత్‌శర్మ, సీనియర్ డివిజనల్ ఇంజనీయర్ మనోహర్‌రెడ్డి, ఐఆర్‌సీటీసీ జాయింట్‌జనరల్ మేనేజర్ వర్మలు వరంగల్ రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. ముందుగా పార్సెల్ కార్యాలయం పక్కనున్న ఖాళీ స్థలాన్ని చూశారు. ప్రస్తుతం డంపింగ్ యార్డుగా వినియోగిస్తోన్న ఈ స్థలం పక్కనే మురికికాలువ ఉండటంపై సీనియర్ డీసీఎం సుమిత్‌శర్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. బేస్ కిచెన్ నిర్మాణం ఇక్కడ ఏమాత్రం అనుకూలంగా ఉండదనే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అనంతరం అధికారుల బృందం ఎస్కలేటర్ ద్వారా నాలుగో ప్లాట్‌ఫారంకు చేరుకుని శివనగర్ వైపు కారు పార్కింగ్ కోసం అభివృద్ధి చేసి ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలాన్ని చూశారు. దీనిపై కొంత సానుకూలంగా ఉన్న ఉన్నతాధికారులు అప్పటికప్పుడు ఇంజనీరింగ్ సిబ్బందితో కొలతలు వేశారు.

అక్కడే మరోవైపు ఉన్న ద్విచక్ర వాహనాల పార్కింగ్ వెనుక ఖాళీ స్థలాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ స్థలం బేస్ కిచెన్‌కు అనుకూలంగా ఉంటుందని అధికారులంతా ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. ఐఆర్‌సీటీసీ నిబంధనల మేరకు వంటశాల(బేస్ కిచెన్)కు అవసరమైన 300 చదరపు గజాల స్థలం అనుకూలంగా ఉంటుందని అధికారులు ప్రాథమికరంగా ఆమోదం తెలిపినట్లు సమాచారం. దీంతో సీనియర్ డీసీఎం సుమిత్‌శర్మ ఈ స్థలాన్ని సత్వరం అభివృద్ధి చేయాలని సీనియర్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. ఈ స్థలాన్నే బేస్‌కిచెన్ కోసం ఖరారు చేసినప్పటికీ సికింద్రాబాద్‌లో మరోసారి ఉన్నత స్థాయిలో చర్చించి ఖరారు చేయనున్నారని తెలిసింది. వరంగల్ రైల్వేస్టేషన్ మీదుగా నిత్యం 90 ప్రయాణికుల రైళ్లు, 40వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని స్టేషన్ మేనేజర్ జి.వెంకటేశ్వర్లు సీనియర్ డీసీఎంకు వివరించారు. చైన్నై, కేరళ, భువనేశ్వర్-న్యూఢిల్లీ మార్గంలో వరంగల్ రైల్వేస్టేషన్ కీలకమైనదని చెప్పారు. సుమారు 2 గంటలకు పైగా సాగిన రైల్వే ఉన్నతాధికారుల బృందం సందర్శనలో కాజీపేట ఇంజనీయర్ అనిల్, ముఖ్య కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ బి.రాజ్‌గోపాల్, ముఖ్య టికెట్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు, స్థానిక సెక్షన్ ఇంజనీయర్ భాస్కర్, ఆరోగ్య అధికారి బీఆర్ మీనా, ఆర్‌పీఎఫ్ సీఐ యు.నర్సింహ పాల్గొన్నారు. కాగా, హెల్త్ ఇన్‌స్పెక్టర్ మీనాకు ముఖ్య ఇంజనీయర్ చివాట్లు పెట్టినట్లు తెలిసింది.



శివనగర్ వైపు స్థలాన్ని పరిశీలిస్తున్న రైల్వే ఉన్నతాధికారులు

ఎన్పీడీసీఎల్ ఐపీసీ అకౌంట్ ఆఫీసర్‌గా రాజేందర్

రెవెన్యూ కాలనీ(హన్మకొండ) : ఎన్పీడీసీఎల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ సెల్(ఐపీసీ వింగ్) అకౌంట్ ఆఫీసర్‌గా నీలారపు రాజేందర్‌ను నియమిస్తూ ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజేందర్ ఎన్పీడీసీఎల్ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం సెక్రెటరీగా పనిచేస్తున్నారు. పదోన్నతి పొందిన రాజేందర్‌కు పలువురు ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ఫైనాన్స్ తిరుపతిరెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు ఎన్.సుబ్రమణ్యేశ్వర్‌రావు, మధు, మల్లయ్య, జి.జితేందర్, శ్రీరాంనాయక్, రవీందర్, భాస్కర్, వేణుబాబు పాల్గొన్నారు.

రాష్ట్రపతిని కలిసిన రూరల్ జిల్లా బీజేపీ నాయకులు


రాష్ట్రపతిని కలిసిన అశోక్‌రెడ్డి, జంగారెడ్డి

సంగెం(వరంగల్‌రూరల్ జిల్లా): భారత దేశ నూతన రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీరాంనాథ్ కోవింద్‌ను బీజేపీ నాయకులు గురువారం ఢిల్లీలో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వివాదరహిత వ్యక్తిగా ఇంతకాలం దేశంలోని పలు ప్రాంతాల్లో పేరు తెచ్చుకున్న కోవింద్‌ను రాష్ట్రపతిగా ప్రజలు గుర్తించారని తెలిపారు. దేశానికి ఆయన సేవలు అవసరమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆమోదించారన్నారు. అనంతరం కోవింద్‌ను నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

రాష్ట్రపతి కోవింద్‌ను కలిసిన వారిలో బీజేపీ వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీ చందుపట్ల జంగారెడ్డి తదితరులు ఉన్నారు.

కమ్యూనిస్టుల త్యాగాలు కేసీఆర్‌కేమి తెలుసు

అధికార దర్పంతో సీఎం వ్యాఖ్యలు

సీపీఎం రాష్ట్ర నేత పోతినేని సుదర్శన్



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సుదర్శన్

మహబూబాబాద్‌టౌన్: తెలంగాణ సెంటిమెంట్‌తో ముఖ్యమంత్రి పీఠమెక్కిన కేసీఆర్ అధికార దర్పంతో కమ్యూనిస్టులపై విమర్శలు చేస్తున్నారని సీపీఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ అన్నారు. పేదల పక్షాన నిలిచే కమ్యూనిస్టులపై విమర్శలు చేస్తే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని చెప్పారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఎం తీరుపై ఆయన మండిపడ్డారు. కమ్యూనిస్టుల త్యాగాలు, చరిత్ర కేసీఆర్‌కు ఏమి తెలుసని అన్నారు.

సెంటిమెంట్‌ను అడ్డంపెట్టుకొని అధికారంలోకి వచ్చిన ఆయన నాటి స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండిపోరాడుతున్న సీపీఎంతో సహా కమ్యూనిస్టులను విమర్శించే నైతికహక్కు కేసీఆర్‌కు లేదన్నారు. 1969 నుంచి అన్ని వర్గాల ప్రజలు కొట్లాడితే తెలంగాణ వచ్చిందే తప్ప ఒక్క కేసీఆర్‌తో రాలేదనే అంశాన్ని గుర్తెరుగాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే నిజాం నిరంకుశత్వాన్ని మైమరిపించేలా పాలన సాగిస్తున్నారంటే ప్రజాస్వామ్యం పట్ల ఏ మాత్రం గౌరవం ఉందో అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నించే ప్రతిపక్షాలకు సమాధానం చెప్పాలే తప్ప ఆగ్రహంతో ఊగుతూ దిగజారి మాట్లాడటం సరికాదని అన్నారు.

రుద్దుతున్న ఫాంహౌజ్ నిర్ణయాలు..

ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఫాంహౌజ్‌లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేస్తూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని పోతినేని సుదర్శన్ విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం పాలన సాగిస్తే కోర్టులు ఎందుకు జోక్యం చేసుకుంటాయని అన్నారు.సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామంలో ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా దళితులను పరామర్శించడానికి వెళ్లడానికి సిద్ధమైన ప్రధాన ప్రతిపక్ష నేత మీరాకుమారిని కూడా అడ్డుకోవడం సరికాదన్నారు. తాను చేసేదే సరైందని.. ఇతరులుచేసేది నిరుపేదల గూడు కోసం నిర్మించే డబుల్ బెడ్‌రూంలకు నిధులు లేవు..కానీ, సీఎం కేసీఆర్ రూ.350కోట్లు వెచ్చించి ప్రగతిభవన్ నిర్మించుకున్నారని సుదర్శన్ విమర్శించారు. ఉద్యమాలకు కేసీఆర్ తలొగ్గి అంగన్‌వాడీ, ఆశావర్కర్ల వేతనాలుపెంచి సొంతగా పెంచినట్లు డబ్బా కొట్టుకుంటున్నారని తెలిపారు. కమ్యూనిస్టులపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, నాయకులు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, సమ్మెట రాజమౌళి, అల్వాల వీరయ్య పాల్గొన్నారు.

జడ్పీలో సూపరింటెండెంట్‌కు డిప్యూటేషన్

నేడో రేపో ఫైల్‌కు ఆమోద ముద్ర

హన్మకొండ టౌన్ : జిల్లా పరిషత్‌లో నిబంధనలు విస్మరించడం అధికారులకు అలవాటుగా మారింది. పాలనా వ్యవహారాల్లోనే కాదు ఉద్యోగుల పోస్టింగ్‌లు, పదోన్నతులవిషయంలోనూ నిబంధనలకు నీళ్లు వదులుతున్నారనే విమర్శలున్నాయి. ఉద్యోగులకు విచ్చలవిడిగా డిప్యూటేషన్‌లు ఇస్తున్నారని ప్రభుత్వానికి అందిన ఫిర్యాదులు అందాయి. దీంతో డిప్యూటేషన్‌లను రద్దుచేసి విజిలెన్స్ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. విచారణ సాగుతున్న క్రమంలో జిల్లా పరిషత్‌లో ప్లానింగ్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణమూర్తికి పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి డిప్యూటేషన్ ఇచ్చేందుకు రంగం సిద్ధమైనట్లు తెలిసింది. దీనికి సంబంధించిన ఫైల్ అధికారుల నుంచి చైర్‌పర్సన్ ఆమోదం కోసం క్యాంపు కార్యాలయానికి చేరినట్లు సమాచారం. సిబ్బంది కొరత ఉందని కృష్ణమూర్తిని పంపించాలని కమిషనర్ కార్యాలయం నుంచి లేఖ వచ్చినట్లు తెలిసింది. శుక్రవారం లోగా ఫైల్‌పై ఆమోద ముద్ర పడే అవకాశం ఉన్నట్లు తెలిసింది. జడ్పీ ఉద్యోగులకు చెందిన కీలక సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న కృష్ణమూర్తి డిప్యూటేషన్‌పై వెళ్లేలా కొంతమంది ఒత్తిడి తెచ్చినట్లు ప్రచారం సాగుతోంది. ఈ విషయమై సీఈవో విజయగోపాల్‌ను వివరణ కోరగా కమిషనర్ నుంచి అందిన లేఖ మేరకు కృష్ణమూర్తికి డిప్యూటేషన్ ఇచ్చేందుకు సిద్ధమైంది వాస్తవమేనని పేర్కొన్నారు. ప్రస్తుతం డిప్యూటేషన్‌పై జిల్లా పరిషత్ పరిధిలో 14 మంది ఎంపీడీవోలు, ఇద్దరు సూపరింటెండెంట్లు, ముగ్గురు సీనియర్ అసిస్టెంట్లు, ఆరుగురు జూనియర్‌అసిస్టెంట్లు నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్నారు.

ఎంప్లాయిమెంట్ కార్డుల పునరుద్ధరణకు అవకాశం

వరంగల్ అర్బన్ జిల్లా ఉపాధి అధికారి వెంకటాపతి

కాకతీయ కాలనీ(హన్మకొండ) : గడువు తీరిపోయిన ఎంప్లాయిమెంట్ కార్డుల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ఉపాధి శాఖ అవకాశం కల్పించిందని వరంగల్ అర్బన్ జిల్లా ఉపాధి అధికారి వి.వెంకటాపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2000 జనవరి 1వ తేదీ నాటికి గడువు ముగిసిన కార్డుదారులు రెన్యూవల్ చేసుకోవచ్చని అన్నారు. కార్డులను పునరుద్ధరించుకునేందుకు ఈ సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ వరకు అవకాశం ఉందని చెప్పారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇదివరకు ఎక్కడైతే రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారో అదే కార్యాలయంలో రెన్యూవల్ చేసుకోవాలని ఉపాధి అధికారి వి.వెంకటాపతి సూచించారు.

వరలక్ష్మి నమోస్తుతే.!

నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు

ఇళ్లల్లోనూ వ్రతాలు.. ప్రత్యేక పూజలు, వాయినాలు

వరంగల్ కల్చరల్/ వరంగల్ రూరల్ కల్చరల్ : పవిత్ర శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే రెండవ శుక్రవారాన్ని వరలక్ష్మి శుక్రవారంగా మహిళా లోకం ఆచరించుకుంటూ వరలక్ష్మి వ్రతాలను చేసుకోవడం సంప్రదాయంగా వస్తోంది. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం అమ్మవారి ఆలయాల్లో పెద్ద ఎత్తున సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. మహిళలు తమ ఇండ్ల వద్ద కూడా ఈ వ్రతాలను ఆచరించుకుంటారు. నగరంలోని ప్రసిద్ధ భద్రకాళి ఆలయంతోపాటు ఎంజీఎం సమీపంలోని రాజరాజేశ్వరి ఆలయం, హన్మకొండ లష్కర్ బజార్, హంటర్‌రోడ్‌లోని సంతోషిమాత ఆలయం, ములుగు రోడ్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో వరలక్ష్మి వ్రతాలు జరుగనున్నాయి. మహాలక్ష్మిదేవిని వరలక్ష్మిగా, వైభవ లక్ష్మిగా, సంతోషిమాతగా, కన్యకా పరమేశ్వరిగా భక్తులు కొలుస్తూ శుక్రవారం వేళ భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలను జరుపుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా ధనకనక, వస్తు, వాహనాది, సమ్పద్దులకు మూలం అమ్మవారే అన్న విశ్వాసంతో



పాటు ఇంటిల్లిపాది సుఖ సౌకల్యాలతో వర్ధిల్లేందుకు లక్ష్మిదేవిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ పూజలను నిర్వహించుకుంటారు.

వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించే వేళ ఉదయాన్నే లేచి మహిళలు తలస్నానం చేసి ఇంటిని శుభ్రం చేసుకుంటారు. ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకుంటారు. ఈ మండపంపైన బియ్యపు పిండితో ముగ్గువేసి కలశం ఏర్పాటు చేసుకుంటారు. అమ్మవారి ఫోటోను అలంకరించుకొని పూజా సామాగ్రి అంతా సిద్ధం చేసుకొని భక్తి శ్రద్ధలతో వ్రతాలు చేసుకుంటారు. సాయంత్రం వేళ ముత్తైదులను పిలిచి పేరంటాలు, వాయినాలిచ్చుకోవడం ఈ వరలక్ష్మి వ్రతం ప్రత్యేకత. ప్రతి మహిళ ఈ పర్వదిన వేళ సందడిగా గడపనుంది. వరంగల్ నగరంలోని ప్రధాన చౌరస్తాలతోపాటు ఇతర ముఖ్య కూడళ్లలో పూలు, పండ్లు, పూజా సామాగ్రి కొనుగోలు చేసుకునేందుకు తరలివచ్చిన మహిళలతో నగరమంతా శ్రావణ శోభతో కిటకిటలాడింది.

పూలు, పండ్లకు భలే గిరాకీ..

శ్రీవరలక్ష్మి వ్రతంకు ప్రధానంగా కావలసిన పూలు, పండ్లు, తమలపాకులు ఇవి ఒక్కసారిగా ధరలు పెరిగిపోయాయి. కిలో చామంతి మల్లెపూలు రూ.500 కాగా, కనకాంబరాల పూలు కిలోకు రూ.వేయి ధర పలుకుతుంది. గులాబీ పూలు కిలో రూ.300 వరకు, పండ్ల ధరలు కూడా భాగా పెంచి విక్రయిస్తున్నారు. పండుగ వ్రతం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున కొనుగోళ్ల చేస్తున్నారు.

పాలకుర్తి సోమన్న ప్రసాదంలో బల్లి

విచారణ జరిపి కాంట్రాక్టర్‌ను తొలగించిన ఆలయ ఈవో

పాలకుర్తి(జనగామ జిల్లా) : నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో తయారుచేసిన ప్రసాదం(పులిహోర) ప్యాకెట్‌లో బల్లి అవశేషాలు ఉన్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. మండలంలోని విస్నూరు గ్రామానికి చెందిన నేతి వెంకటరమణ సతీమణి శ్యామల, కూతురు వర్షితతో కలిసి శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. గుట్టపై మండపం ఆవరణలో ప్రసాదం(పులిహోర) విక్రయిస్తుండగా వెంకటరమణ మూడు ప్యాకెట్లు కొనుగోలు చేశారు. ఒక ప్యాకెట్‌లోని ప్రసాదాన్ని కూతురు వర్షితకు తినిపిస్తుండగా బల్లి అవశేషాలు ఉన్నట్లు గమనించారు. దీంతో ఆందోళన వ్యక్తంచేసిన వెంకటరమణ తండ్రి మధుకర్‌కు విషయం తెలియజేయడంతో గుట్ట వద్దకు వచ్చి వర్షితను స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు.

ఈ విషయంపై ఈవో సదానందంను వివరణ కోరగా ఆలయంలో తయారు చేసిన లడ్డూ, ప్రసాదంలో బల్లి మృతి చెంది ఉందని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. దీనిపై విచారణ జరిపి కాంట్రాక్టర్‌ను తొలగించినట్లు చెప్పారు. అలాగే ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు ఆలయానికి చేరుకొని భక్తులను విచారించారు. బల్లి పడిన పులిహోర ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.


బల్లి పడిన పులిహోర ప్యాకెట్ ఇదే

ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

కొత్తగూడ : ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు భూర్క వెంకటన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆదివాసీ దినోత్సవం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలకు కల్పించిన హక్కులను, చట్టాలను అమలు చేయకుండా అణచివేస్తున్నారని ఆరోపించారు. పాలకులు ద్వంద నీతిని బట్టబయలు చేస్తూ హక్కుల రక్షణకు ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. 6న కొత్తగూడలో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో గుగులోత్ హచ్చనాయక్, కుంజ లక్ష్మినర్సు, ఈ శ్రీశైలం, సోగ్రబేగం, వీరేషం, పాల్గొన్నారు.

పబ్లిక్ వాయిస్..

వాటర్ ట్యాంకులను శుభ్రపర్చాలి



ఆకుల ప్రశాంత్, మాటేడు

మాటేడు గ్రామంలోని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును శుభ్రపర్చడంతో పాటు క్లోరినేషన్ చేయాలి. రోజుల తరబడి ట్యాంకును శుభ్రపర్చకపోవడం వల్ల గ్రామస్థులు చర్మవ్యాధులు, జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి ట్యాంకును శుభ్రపర్చాలి.

- తొర్రూరు

హలో.. హలో..

తొర్రూరు మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎన్.వెంకటేశ్వర్లు, తహసీల్దార్: 7995074793
వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జిఎంపీడీవో: 9490117696
మహంకాళి బుచ్చయ్య, ఎంఈవో: 9491824619
శ్రీనివాస్, ఏఆర్ఐ: 9491028709
రంగాచారి, ఈవోపీఆర్డీ: 9866561559

- తొర్రూరు

ఆస్పత్రి సమాచారం

మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ భీమ్‌సాగర్, ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్‌లు అందుబాటులో ఉంటారు. వైద్యులు చంద్రశేఖర్, సురేందర్, ఇ. వెంకటేశ్వర్లు, ఈ.వెంకటేశ్వర్లు, బాలునాయక్, సాయిబాబా మానునాయక్, రాజ్‌కుమార్, శిరీష్, వైదేహి, శిరీష్‌కుమార్, వినీల్‌రెడ్డిలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఓపీలో విధులు నిర్వహిస్తారు. గైనకాలజీ విభాగంలో డాక్టర్లు కవిత, పూర్ణిమ, వీరన్న, ప్రత్యేక నవజాతశిశువు కేంద్రంలో ప్రమోద్‌రెడ్డి, స్రవంతి, భవానిచక్రవర్తి, రేఖలు వైద్య సేవలందిస్తారు.

శుక్రవారం డాక్టర్ మధుసూదన్‌రావు అందుబాటులో ఉంటారు.

-మహబూబాబాద్ క్రైం

తొర్రూరు క్లస్టర్ ఆస్పత్రిలో శుక్రవారం.. ఓపీ వేళలు..

ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డాక్టర్ మీరజ్ (దంత వైద్యనిపుణురాలు) అందుబాటులో ఉంటారు.

- తొర్రూరు

గ్యాస్ సమాచారం

తొర్రూరులోని తిరుమల గ్యాస్ ఏజెన్సీలో ఆగస్టు 3న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి ఆగస్టు 9న పంపిణీ చేయనున్నట్లు మేనేజర్ తెలిపారు. బుకింగ్ కోసం 08719- 230111, 219449 సంప్రదించవచ్చును.

- తొర్రూరు

నూతన కల్లు విధానాన్ని రూపొందించాలి

కల్లుగీత కార్మిక సంఘం ప్రచారజాతలో వక్తలు



కురవిలో ప్రచారయాత్రలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న

గార్ల: తెలంగాణలో నూతన కల్లు విధానాన్ని రూపొందించి గీత కార్మిక సంక్షేమానికి రూ. 5వేల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు గంధశిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారయాత్ర గురువారం మండలానికి చేరుకుంది. ఈసందర్భంగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద జరిగిన ప్రచార యాత్రసభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గీత కార్మికులకు ఆదరణ లేక దుర్భర జీవితాలను గడుపుతున్నారన్నారు. సామాజికంగా ఆర్థికంగా వెనుక బాటుకు గురైన వారిని వృత్తిపరమైన భద్రత లేక సామాజిక వెలివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పక్క ప్రభుత్వ ప్రోత్సాహం కరువై కల్లుగీత వృత్తి భారమవుతున్న తరుణంలో ఎక్సైజ్ దాడులు పెరిగిపోయి గౌడ కులస్థులు అభద్రతా భావంతో కాలం గడుపుతున్నారన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల సామాజిక అభివృద్ధిని కాంక్షించి ప్రచార యాత్రను చేపట్టినట్లు ఆయన తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని హైద్రాబాద్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సభకుతోడేటి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించగా సంఘం ఈశ్వర్‌లింగం, గట్టు రాజన్న, శ్రీనివాస్ గౌని వెంకన్న, మోహన్, వెంకట్రాజ్యం, నాగరాజు, రవి, కృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి

డోర్నకల్: సర్ధార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు గాదె నాగేశ్వర్‌రావు, నలమాస రమేష్ డిమాండ్ చేశారు. డోర్నకల్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం రూ. 5వేల కోట్లు కేటాయించాలని కోరారు. సమావేశంలో పంజాల వీరన్న, గండి రాంమోహన్, ఉపేందర్, అంజయ్య, మల్లికార్జున్, గంగయ్య, శ్రీను, పాపయ్య, రాములు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలి

కురవి: సర్వాయి పాపన్న విగ్రహన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించి, ఆయన జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని మండలంలో గురువారం ప్రచారజాత నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాంపల్లి వెంకన్న, రాఘవులు, గంధసిరి శ్రీనివాస్, గోరు రాజన్న, అంజయ్య, కత్తి రమణాకర్, కత్తి వెంకన్న, బండి వెంకన్న, వీరన్న, మల్లయ్య,వెంకటమల్లు,అయోధ్యపాల్గొన్నారు.

యాత్రను జయప్రదం చేయాలి

బయ్యారం : సర్ధార్ సర్వాయి పాపన్న యాదిలో చేపట్టిన ప్రచారయాత్రలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి మోహన్ పిలుపునిచ్చారు. ప్రచారయాత్ర గురువారం బయ్యారం చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పాపన్న 367జయంతిని గ్రామగ్రామాన నిర్వహించాలన్నారు. వెంకన్న, శ్రీనివాస్, రాఘవులు, సత్యం, రవి, నరేష్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రెడ్యానాయక్

కురవి : విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అనుకూలంగా ఉందని, త్వరలోనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఈనెల 6న నిర్వహించే విశ్వబ్రాహ్మణుల చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆయన గురువారం కురవిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు కార్పొరేషన్, పెన్షన్ సౌకర్యం కల్పించేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో బండోజు ఉపేంద్రాచారి, చిట్టిమల్ల రఘు, దూదికట్ల రవింద్రాచారి, బాణాల శ్రీనివాస్, దూదికట్ల శ్రీనివాసాచారి, దూదికట్ల వెంకన్న, రాగవాచారి, ఆకోజు శ్రీనివాసచారి, భాస్కరాచారి పాల్గొన్నారు.

కమ్యూనిస్టులపై విమర్శలు సహించరు

గార్ల: చరిత్ర తెలియని కేసీఆర్ కమ్యూనిస్టులపై విమర్శలు చేస్తే తెలంగాణ సమాజం సహించదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ, మలి ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్రను మరిచిపోయి ప్రేలాపణలు చేయడం తగదన్నారు. నిజాం పాలనలో రజాకార్ల దురాగతాలను సాయుధ పోరాటం ద్వార ఎదుర్కున్న చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. తెలంగాణ సమాజానికి రాజకీయ చైతన్యం పోరాట స్ఫూర్తిని రగిలించింది కమ్యూనిస్టులేనని హితవు పలికారు. తెలంగాణలో ఎదురు లేదనుకుంటున్న కేసీఆర్‌కు కమ్యూనిస్టుల ఉద్యమాలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని, జీర్ణించుకోలేని సీఎం నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. సమావేశంలో జంపాల వెంకన్న, పంజా కోటయ్య, వై లక్ష్మీనారాయణ, వీరన్న, బిక్షమయ్య, గౌడి నాగరాజు, రాగం రమేష్, కోటి, పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

బయ్యారం : మండల కేంద్రంలో ఈ నెల 5న ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఖమ్మంనకు చెందిన అఖిల కంటి ఆసుపత్రి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శ్రీహరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

టీఆర్ఎస్ గ్రామ ఇన్‌చార్జిలు వీరే

కొత్తగూడ : టీఆర్ఎస్ గ్రామా ఇన్‌చార్జిలను ఆపార్టీ మండల అధ్యక్షుడు కొట్టెం బుచ్చయ్య గురువారం ప్రకటించారు. కొత్తగూడ గ్రామానికి జంగాల విశ్వనాథం, ఈసం సమ్మయ్య. జంగావానిగూడెం ఢిల్లీ మోహన్‌రావు, సిరిగిరి సురేష్. పొగుళ్ళపల్లి బంగారి నారాయణ, బానోత్ వీరన్న. సాధిరెడ్డిపల్లి కొమ్మనబోయిన వేణు, తొట్టి సత్యం, ఓటాయి తోట మాదవులు, భూక్య సంతోష్. గుండంపల్లి గుళ్ళపల్లి శ్రీనివాస్, వద్ది సుధాకర్, ముస్మీ కాసర్ల సాంబయ్య, వేలుబెల్లి బొల్లు రవి, యాకుపాషా, బత్తులపల్లి ఈసం స్వామి, ఎదుళ్ళపల్లి గజ్జి కొమురెల్లి, కార్లాయి కల్తి వీరయ్యను నియమించినట్లు ఆయన తెలిపారు.

తీజ్ పండుగను ప్రభుత్వమే నిర్వహించాలి

గార్ల: గిరిజనుల ముఖ్యమైన పండుగ తీజ్‌ను ప్రభుత్వమే నిర్వహించాలని సేవాలాల్ జనసేనా సమితి జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ డిమాండ్ చేశారు. గురువారం గార్లలో విలేకరులతో మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండుగ రోజున సెలవు ప్రకటించాలని కోరారు. సమావేశంలో బిక్కునాయక్, మహేష్, శివ, హన్మంతు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

బయ్యారం : సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత ఫెన్షన్ విధానాన్ని పునురుద్ధరించాలని తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్‌సీపీఎస్ఈఏ) మండల అధ్యక్షుడు రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బయ్యారంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోరుతూ ఆగస్టు 8,9 తేదీలలో అన్ని మండల కేంద్రాలలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం పాటిస్తూ అన్నిశాఖల ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి సామూహిక సెలవులు పెట్టాలన్నారు. సమావేశంలో రవి, కోటేశ్వరరావు, రాంజీ, రూప్లా, సునీత పాల్గొన్నారు.

9న ఆదివాసీ హక్కుల రక్షణ ర్యాలీలు



సదస్సులో మాట్లాడుతున్న ఎన్డీ జిల్లా నాయకుడు మదార్

బయ్యారం : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 9న భద్రాచలం, కంబాలపల్లి, ఇల్లందు, పాఖాలకొత్తగూడ, ములుగు, మహబూబాబాద్ కేంద్రాలలో ఆదివాసీల హక్కుల రక్షణ ర్యాలీలు, సదస్సులు నిర్వహించనున్నట్లు ఎన్డీ జిల్లా నాయకుడు మదార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆపార్టీ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకొచ్చినప్పటికి వాటిని తుంగలోతొక్కుతుందన్నారు. అడవీలో నిక్షిప్తమైన వివిధ రకాల సహజ సంపదను కాజేసేందుకే ఆదివాసీ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. పోడు భూములు సాగుచేస్తున్న రైతులపై అక్రమ కేసులు బనాయిస్తూ జైలుపాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సమ్మయ్య, చిన్నలింగన్న, కొమరయ్య, కోటమ్మ, అనసూర్య పాల్గొన్నారు.

ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ ర్యాలీ

గార్ల: వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ ర్యాలీని గురువారం గార్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైధ్యశాఖాధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌ను 9 నెలల నుంచి 15 సంత్సరాలలోపు పిల్లలకు తప్పక వేయించాలన్నారు. ఈ నెల 10న జాతీయ నులిపురుగుల నివారణలో భాగంగా సంవత్సరం నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికి భోజనాంతరం మాత్రలు వేయాలని సూచించారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవడం సురక్షితమన్నారు. బాలింతలకు కేసీఆర్ కిట్టు అందజేయ బడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, డాక్టర్ కృష్ణ చైతన్య, రాణా ప్రతాప్, హరికిషన్, జ్యోతి, సులక్ష్మి, సీహెచ్‌వో సావిత్రి, గోపీ, పాల్గొన్నారు.

పశువులు మేసిన మొక్కస్థానంలో మరో మొక్క

డోర్నకల్ : హరితహారంలో డోర్నకల్ వ్యవసాయ మార్కెట్ ఎదుట స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ నాటిన మొక్కకు రక్షణలేకపోవడంతో ఆమొక్కను పశువులు మేశాయి. ఆస్థానంలో గురువారం ఫీల్డ్ అసిస్టెంట్ వీరస్వామి మరో మొక్కను నాటి కంచె ఏర్పాటు చేశాడు.

ఎవుసానికి భద్రత

వరంగల్ అర్బన్ అగ్రికల్చర్

పంటల సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉండి దిగుబడి తక్కువగా వచ్చే ప్రాంతాల్లో, భూసారాన్ని కాపాడుకుంటూ సుస్థిర దిగుబడిని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా పథకాన్ని పథకాన్ని ప్రవేశపెట్టింది. ముఖ్యంగా దేశంలో ఉత్పత్తి అయ్యే పప్పు దినుసులు ప్రజలకు సరిపోక విదేశాలనుంచి దిగుబడి చేసుకుంటున్నారు. ఈ తరుణంలో 2007 సంవత్సరంలో పప్పుదినుసుల ఉత్పత్తిని పెంచడానికి జాతీయ ఆహార భద్రతా పథకాన్ని రూపకల్పన చేశారు. ఈ పథకంలో గతంలో పప్పుదినుసుల మాత్రమే ఉండేవి. కాలక్రమంలో 2014 నుంచి చిరుధాన్యాలైన జొన్న, మొక్కజొన్న, రాగులను చేర్చారు. ఆ తర్వాత పత్తి పంటను పథకంలో చేర్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పథకం అమలుతీరుపై వివరాలివీ..



- అన్నదాతలకు అండగా నిలుస్తున్న ఆహార భద్రతా పథకం
- భూసారాన్ని పరిరక్షిస్తూ, సుస్థిర దిగుబడుల సాధనకు చేయూత
- అధునాతన వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కార్యక్రమాలు
- పప్పుదినుసులు, చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం



జిల్లాలకు పంటలవారీగా మంజూరైన నిధులు(రూ.లలో)

జిల్లా	వరి	పప్పుదినుసులు	చిరుధాన్యాలు	పత్తి
వరంగల్ రూరల్	1.10 కోట్లు	10 లక్షలు	20 లక్షలు	---
వరంగల్ అర్బన్	35 లక్షలు	10 లక్షలు	8 లక్షలు	4 లక్షలు
జయశంకర్	1.80 కోట్లు	10 లక్షలు	6 లక్షలు	5 లక్షలు
జనగామ	83 లక్షలు	60 లక్షలు	16 లక్షలు	5 లక్షలు
మహబూబాబాద్	1.15 కోట్లు	1.20 కోట్లు	20 లక్షలు	3 లక్షలు

జాతీయ ఆహార భద్రతా పథకం కింద మంజూరైన నిధులతో రైతులకు విత్తనాలు, బయోఫెర్టిలైజర్లు, బయో ఏజెంట్లు, విత్తన శుద్ధి మందులు, కలుపు నివారణ మందులు, పురుగు నివారణ మందులను రాయితీపై అందజేస్తారు.

రైతులకు అందిస్తున్న సూచనలివీ..

- వరి పంట సాగుకు ముందు పెసరను సాగు చేసుకోవచ్చని రైతులకు తెలియజేస్తున్నారు.
- యాసంగిలో వరి సాగుకు నీరు అంతగా అందుబాటులో లేని ప్రాంతాల్లో మొక్క జొన్న సాగును చేపట్టాలని అధికారులు రైతులకు సలహాలు ఇస్తున్నారు.
- పంట మార్పిడి ద్వారా భూసారం క్షీణించకుండా ఉంటుందని రైతులకు సూచిస్తున్నారు.
- కమతాల్లో భూసార పరీక్షలు జరిపించి, అధిక దిగుబడినిచ్చే విత్తనాలను సబ్సిడీపై అందజేస్తున్నారు. కొత్త వంగడాలను ఎంపిక చేసుకొని వరి విత్తనాలను సూడోమోనాస్ అనే జీవ శిలీంధ్ర నాశనితో, ఇతర విత్తనాలను ట్రైకోడెర్మా విరిడి అనే శిలీంధ్ర నాశనితో విత్తన శుద్ధి చేయాలని రైతులకు సూచిస్తున్నారు.
- ఒకవేళ రైతులు విత్తన శుద్ధి చేయలేకపోతే వరి పైరుపై సూడోమోనాస్‌ను లీటరు నీటిలో 10 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని అవగాహన కల్పిస్తున్నారు.
- ఈ పథకం కింద జీవ శిలీంధ్ర నాశినులతో పాటు సూక్ష్మ పోషక పదార్థాలను, కలుపు మందులు, పురుగు మందులను హెక్టారుకు రూ.1500కు మించకుండా రైతులకు సబ్సిడీగా అందజేస్తున్నారు.
- నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతులను రైతులకు ప్రత్యక్షంగా చూపించేందుకు 'ఫీల్డ్ డే' పేరిట రైతు క్షేత్ర దినోత్సవాన్ని జరుపుతున్నారు. సాగు పద్ధతుల వాడకం తీరుతెన్నులపై రైతులకు శిక్షణ ఇస్తున్నారు.



అధికారులకు టార్గెట్లు ఇచ్చాం

జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలో పకడ్బందీగా అమలుచేసేందుకు అధికారులకు టార్గెట్లు ఇచ్చా. ఖరీఫ్ పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, విత్తనశుద్ధి మందులు ఇతర ఇన్‌పుట్స్ ముందుగానే అందజేశాం. అంతర పంటలుగా పప్పు దినుసులు సాగు చేసేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నాం. ఈ మేరకు రైతు ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసేందుకు రైతులను ఎంపిక చేశాం.

- ఉషా, వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల వ్యవసాయ అధికారి



వ్యవసాయ సాంకేతికతపై పొలాల్లోనే ఎగ్జిబిషన్లు

నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతుల గురించి నేరుగా రైతుల పొలాల్లోనే ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించాం. ఇందుకు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నాం. జాతీయ ఆహార భద్రతా పథకాన్ని రైతులంతా పాటించేలా అవగాహన కల్పిస్తున్నాం.

- పిల్లి సారంగం, జాతీయ ఆహార భద్రతా పథకం కన్సల్టెంట్



గ్యాస్ రాయితీ తుస్

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత నిర్ణయంపై ప్రజాగ్రహం
పేద, మధ్యతరగతి వర్గాలపై పెనుభారం

రఘునాథపల్లి(జనగామ జిల్లా): వంట గ్యాస్ సిలిండర్లపై రాయితీ ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సామాన్య, మధ్య తరగతి కుటుంబాల్లో నిరసన వ్యక్తమవుతోంది. గ్యాస్ సబ్సిడీ ప్రతినెలా రూ.4 తగ్గిస్తూ, కాలక్రమంలో రాయితీకి పూర్తిగా స్వస్తి పలకనున్నట్లు కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 9 నెలల పాటు రూ.4 చొప్పున రాయితీలో కోతపెట్టి, అనంతరం మొత్తం సబ్సిడీని ఎత్తివేయనున్నారు. ఈ నిర్ణయం వల్ల సంపన్న వర్గాలపై పెద్దగా ప్రభావం పడకపోయినా నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలపై మాత్రం తీవ్ర ప్రభావం ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు.

తెల్లరేషన్ కార్డుదారులందరికీ కనెక్షన్లు..

ఇప్పటికే కిరోసిన్, చక్కెర పై సబ్సిడీని ఎత్తివేయడంతో ఇబ్బంది పడుతున్న సామాన్యులకు తాజా నిర్ణయం మరింత ఇబ్బందికరంగా మారనుంది. ఇంటింటికీ గ్యాస్ కనెక్షన్ ఉండాలనే అభిమతంతో తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం శుభపరిణామం. ఇంత వరకు బాగానే ఉన్నా గ్యాస్ పై ఇస్తున్న రాయితీని ఎత్తివేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సాధారణ, మధ్య తరగతి ప్రజలకు రుచించడం లేదు. ఇలాగైతే పొగరహితం ఎలా సాధ్యమవుతుందో అర్థం కావడం లేదు. మహిళలు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాయితీ ఎత్తివేస్తే గ్యాస్ సిలిండర్ కొనలేని పరిస్థితుల్లో కట్టెల పొయ్యిలే శరణ్యమవుతాయని అంటున్నారు. జనగామ జిల్లాలో హిందూస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ కంపెనీలకు సంబంధించిన సుమారు 1,36,055 మంది గ్యాస్ సిలిండర్ వినియోగదారులున్నారు. ప్రతి నెలా జిల్లా లోని వినియోగదారులకు రూ.1.23 కోట్ల సబ్సిడీ లభిస్తుంది. 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం రూ.574 ఉంది. ఇందులో సబ్సిడీ రూ.90 వినియోగదారుడి ఖాతాలో జమ అవుతాయి. 9 నెలల తర్వాత సబ్సిడీ మొత్తం ఎత్తివేస్తే సుమారు నెలకు రూ.1.23 కోట్లు ప్రభుత్వానికి మిగులుతాయి.



సబ్సిడీ ఎత్తివేత దారుణం

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేయడం చాలా దారుణం. గ్యాస్ సబ్సిడీ ఎత్తివేస్తే సిలిండర్ ధరలు ఇంకా పెరిగిపోయే ప్రమాదముంది. ప్రజలను కట్టెల పొయ్యిల నుండి తప్పించి గ్యాస్ పొయ్యిల వాడకం అలవాటు చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఆకస్మికంగా సబ్సిడీని ఎత్తివేయడానికి నిర్ణయం తీసుకోవడం పేద, మధ్య తరగతి కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ ను అందని ద్రాక్షగా మార్చడమే. గ్యాస్ సబ్సిడీని యథావిధిగా కొనసాగించాలి.

- చింతల రేణుక, రఘునాథపల్లి

వెనుకబడిన చేయూత



- డ్రై ఇయర్‌గా 2016-17
- ఈ ఆర్థిక సంవత్సరంలోనూ జాడలేని వార్షిక ప్రణాళిక
- కులవృత్తుల ఫెడరేషన్లకు ప్రోత్సాహం కరువు
- బీసీ కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించని రాష్ట్ర సర్కారు

కలెక్టరేట్(వరంగల్ అర్బన్ జిల్లా)

'జిల్లాల పునర్విభజనతోనైనా సంక్షేమ ఫలాలు అందుతాయని ఆశించిన వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు నిరాశే మిగిలింది. కుల వృత్తినే నమ్ముకొని బతుకుబండి నెట్టుకొస్తున్న తమ జీవనగతి మారుతుందని ఆశించిన బీసీలకు ప్రోత్సాహం కరువైంది. గత రెండేళ్లుగా బీసీ కార్పొరేషన్ నుంచి సబ్సిడీ రుణాలు అందకపోవడంపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరం 'డ్రై ఇయర్'గా మిగిలిపోగా, 2017-18 ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా రాష్ట్ర సర్కారు వార్షిక ప్రణాళికను ప్రకటించలేదు. దీంతో బీసీ యువత ఆందోళనలో మునిగిపోయారు. వివరాలివీ..

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా గత రెండేళ్లుగా సబ్సిడీ రుణాలు అందాయి. కేవలం బీసీలకు మాత్రం అందలేదు. దీంతో సహజంగానే బీసీ నిరుద్యోగ యువతలో విస్మయం వ్యక్తమవుతోంది. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా వరంగల్ అర్బన్ జిల్లాలో 11,20,468 మంది జనాభా ఉండగా, వీరిలో బీసీలు 6,64,146 మంది ఉన్నారు. టీఆర్ఎస్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఎస్సీ, బీసీ, మైనారిటీ, ఎస్టీ కార్పొరేషన్ల నుంచి 80 శాతం రాయితీతో రూ. 5లక్షలకు మించకుండా రుణాలిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. చివరిసారిగా 2015-16 ఆర్థిక సంవత్సరానికి మాత్రమే రుణాలు అందించింది. 2015-16 ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీసీ యువతకు రాయితీ రుణాలు ఇవ్వడం గమనార్హం.

జిల్లాల పునర్విభజన అనంతరం..

జిల్లాల పునర్విభజన అనంతరం వరంగల్ అర్బన్‌కు 285 యూనిట్లు కేటాయించగా, 20 యూనిట్లకు మినహా మొత్తం గ్రౌండింగ్ అయినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే గత రెండేళ్లుగా బీసీ కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకపోవడం గమనార్హం. బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు పొంది జీవితంలో స్థిరపడతామని ఆశించిన నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. యువతలో పలువురు బీసీ కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చి రాయితీ రుణాలపై నేటికీ ఆరా తీస్తున్నారు.

కులవృత్తులకు మొండిచెయ్యి..

కులవృత్తులే ఆధారంగా జీవిస్తున్న కుటుంబాలకు ప్రోత్సాహం కరువైంది. మారిన పరిస్థితులకు అనుగుణంగా కులవృత్తులను అభివృద్ధి చేసుకునేందుకు తగిన పెట్టుబడి లేక.. ఉన్న వృత్తిలో వస్తున్న డబ్బులు సరిపోక చాలా కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. 15 మంది సభ్యులు ఉండి, గుర్తింపుపొందిన సంఘానికి బ్యాంక్ అనుమతితో రూ.30 లక్షల రుణం అందిస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.15వేలు రాయితీ అందించగా రూ.15వేలు బ్యాంక్‌లు రుణంగా ఇవ్వాల్సి ఉంటుంది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో కుల సంఘాలకు సబ్సిడీ రుణాలు అందించలేదు. 2017-18 ఆర్థిక సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాల ఊసె ఎత్తడం లేదు. దీంతో బీసీ కుల వృత్తుల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.







గుర్తింపు పొందిన కులసంఘాలు 11..

వరంగల్ అర్బన్ జిల్లాలో గుర్తింపు పొందినవి 11కుల సంఘాలు ఉన్నాయి. ఇందులో రజక సహకార సంఘం, నాయిబ్రాహ్మణ, వడ్డెర, పూసల/క్రిష్ణ బలిజ, బోయ, సగర/ఉప్పర, బట్రాజు సహకార సంఘం, కుమ్మర, విశ్వబ్రాహ్మణ, గౌడ/గీత కార్మిక, మేదర కుల సంఘాలు ఉన్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించి బీసీ నిరుద్యోగులకు, కుల వృత్తుల వారమైన తమను ఆదుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా బీసీ కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించి తమను ఆదుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



నూతన వార్షిక ప్రణాళిక ప్రకటించాలి

రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌కు వెంటనే బడ్జెట్ కేటాయించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి. గత రెండేళ్లుగా బీసీ నిరుద్యోగ యువత రుణాల కోసం ఎదురుచూస్తున్నారు. రెండు సంవత్సరాలకు సంబంధించిన బడ్జెట్‌ను ఇప్పుడే కేటాయించి యూనిట్లు ఎక్కువ ఇవ్వాలి. 2017-18 వార్షిక ప్రణాళిక వెంటనే ప్రకటించాలి.

- విద్యాసాగర్, బీసీ సంక్షేమ సంఘం అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు



ప్రభుత్వం నుంచి బడ్జెట్ రాలే..

బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంకా బడ్జెట్ కేటాయించలేదు. ప్రస్తుతం గుడుంబా బాధిత కుటుంబాలకు యూనిట్లు పంపిణీ చేస్తున్నాం. ప్రభుత్వం ఆదేశిస్తే 2017-18 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ప్రణాళిక తయారు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఎప్పుడు వస్తదనే దానిపై స్పష్టత లేదు.

- నిస్సార్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, అర్బన్

అక్కంపేట యాదికి లేదా?



గత సంవత్సరం అక్కంపేట జయశంకర్‌సార్ జయంతి సభలో నినాదాలు చేస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

- ఆరేళ్ల క్రితం జయశంకర్ సార్ సంతాప సభలో వరాలిచ్చిన నేతల కోసం గ్రామస్థుల ఎదురుచూపులు
- నేటివరకు ఊరివైపు కన్నెత్తిచూడని ప్రజాప్రతినిధులు
- సమస్యలతో స్థానికులు సతమతం
- 6న జయశంకర్ సార్ జయంతికి సీఎం కేసీఆర్ వచ్చేనా?

ఆత్మకూరు(వరంగల్ రూరల్ జిల్లా)

తెలంగాణ సిద్ధాంత కర్త జన్మస్థానమైన అక్కంపేట గ్రామాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా అభివృద్ధి చేస్తామని.. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తీసుకొస్తామని నేతల హామీలు తీరేదెప్పుడోనని గ్రామస్థులు కేసీఆర్ రాక కోసం ఎదురు చూస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సంకల్పాన్ని తీర్చేందుకు ఆరు సంవత్సరాల క్రితం సార్ దశదిన కర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో నేతలు హామీల వర్షాలు కురిపించారు. సుచిరిండియా స్వచ్ఛంద సంస్థ గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఈ సభలో స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితోపాటు మరెందరో నేతలు వరాలు కురిపించారు. ఇవేవీ ఇప్పటిదాకా నెరవేరలేదు. 6న జయశంకర్ జయంతిని పురస్కరించుకుని గ్రామం ప్రస్తుత పరిస్థితిపై ప్రత్యేక కథనం.

ఎక్కడి సమస్యలు అక్కడే..

గ్రామంలో అంతర్గత రోడ్లు లేక నానా అవస్థలు పడుతున్నారు. డ్రెయినేజీలు లేక మురికి నీరు, వాడక నీరు రోడ్లపైన ప్రవహించడంతో దోమలకు ఆవాసాలుగా మారాయి. ఇందిరమ్మ గ్రామాలు వచ్చాయే తప్ప వాటికి పూర్తి స్థాయిలో బిల్లులు రాక అర్ధాంతరంగా నిలిచిపోయిన గృహాలు, మరుగుదొడ్లు లేక, కనీస వసతులైన విద్యార్థులకు తరగతి గదులు, గ్రామ పంచాయతీ భవనం, పశువైద్య శాల లేక ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా కనీసం రెవెన్యూ గ్రామంగా మార్చని దుస్థితి నెలకొందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతి, జయంతికి నేతలు వస్తున్నారు.. హామీలు ఇస్తున్నారే తప్ప అమలుకు నోచుకోవడం లేదని గ్రామస్తులు బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు.

సీపీ ఆధ్వర్యంలో నాటిన మొక్కల జాడ గల్లంతు..

నగర పోలీసు కమిషనర్ జి. సుధీర్‌బాబు అక్కంపేటను దత్తత తీసుకొని గ్రామంలో మొక్కలు నాటించారు. వాటికి నీరు పోసేవారులేక ఎండిపోతున్నాయి. ఇటీవల సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు బెంచీలను ఉచితంగా అందించారు. గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పలుమార్లు అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా మార్చాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి, డిప్యూటీ సీఎం కడియం శ్రీహరికి, నగర పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబుకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది.

సీఎం సార్ వచ్చేనా?

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గ్రామానికి తీసుకొచ్చి సార్ ఆశయాలను గ్రామాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్న నేతల హామీలు ఈ జయంతికైనా సీఎంను తీసుకొస్తారా.. అని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. జయంతి సభను విజయవంతం చేసేందుకు ప్రజలను మభ్యపెట్టేందుకు మళ్లీ హామీలు జల్లులు కురిపిస్తారా.. అని గ్రామస్థులు వాపోతున్నారు. జయశంకర్ పేరుతో రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందని అక్కంపేట గ్రామస్తులు అంటున్నారు. అయినా గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

అక్కంపేట నుంచే సార్ పోరుబాట..





జయశంకర్ సార్ శిష్యులు కేతమ్మ, తెలంగాణ రవియాదవ్

విప్లవాల పురిటి గడ్డ అక్కంపేటలో జన్మించిన కొత్తపల్లి జయశంకర్ సార్ స్వరాష్ట్రంతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించారు. విద్యార్థులు ఆడుకునేందుకు పాఠశాల పక్కనే ఉన్న తన మామిడి తోటను తొలగించి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే విద్యార్థుల కోసం ఎకరం భూమిని విరాళంగా ఇచ్చారు. అప్పటి నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధకు అక్కంపేట నుంచే పోరుకు సార్ శ్రీకారం చుట్టారు. గ్రామంలో అందరికి ఉద్యమ పాఠాలు బోధించారు. 1998వలో మొదటి శిష్యుడిగా బొల్లబోయిన రవియాదవ్ అలియాస్ తెలంగాణ రవియాదవ్, కేతమ్మ, సాయిలుతో పాటు అందరిని తెలంగాణ ఉద్యమం వైపు మళ్లించారు. జయశంకర్ సార్ పిలుపుమేరకు అప్పటి ఆత్మకూరు సర్పంచ్ చిదిరాల సుధాకర్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంలో తన అనుచరులతో చేరారు.



సీఎం సార్.. మా ఊరికొస్తే సంతోషిస్తాం

- సర్పంచ్ కూస కుమారస్వామి

అక్కంపేట గ్రామానికి అగ్రనేతలు వచ్చి హామీల జల్లులు కురిపించింది వాస్తవమే. కానీ ఇంతవరకు అభివృద్ధి పనులు జరిగిన దాఖలాలు లేవు. ఈవిషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం రాలేదు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కేసీఆర్‌ను అక్కంపేటకు తీసుకొచ్చేందుకు ఎంతో ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. ఈ నెల 6న జయశంకర్ సార్ జయంతికి సీఎం కేసీఆర్ వస్తే సంతోషిస్తాం.



అభివృద్ధి చేయలేక పోతున్నాం..

-గోపు మల్లికార్జున్, ఎంపీపీ

జయశంకర్ సార్ ఆశయాలను, ఆయన కన్న కళలను నెరవేర్చలేక పోతున్నందుకు ఆవేదనగా ఉంది. గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని జయశంకర్ సార్ పరితపించేవారు. మా గ్రామానికి ఎందరో నేతలు వస్తున్నారు. వారు ఇస్తున్న హామీలు నెరవేరకపోవడంతో నిలదీస్తున్నారు. అధికార పార్టీలో ఉండి కూడా అభివృద్ధి చేయకపోవడంతో నాకు ఎంతో బాధ కలుగుతోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అక్కంపేటను పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

What is Composite Cash Credit?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?
a) Company Shares
b) Compulsory Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

